https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 323 | కర్నూలు | ఆదివారం, 7 ఏప్రిల్ 2024 | పేజీలు 10 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



# కేంద్రంలో మళ్లీ ఎన్డీఏదే అధికారం

- జగనాసురుడిని అంతమొందించడమే లక్ష్యం
- ఇసుకాసురుడిని సంహరించేందుకు కలసి రావాలి
- రావణుడి అంతం కోసమే కలసికట్టుగా పోరాడుతున్నాం
- రాష్ట్ర అభివృద్ధి కోసమే బిజెపితో పొత్తులు
- పల్నాడు జగనళం సభలో చందరబాబు వెల్లడి
- లావు శ్రీకృష్ణదేవరాయులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు



పల్నాడు,ఏప్రిల్6(శ్రీ చక్ర) :

రాష్ట్రంలో రావణాసురుడిని అంతం చేసేందుకే బీజేపీతో కలిసి ముందుకెళ్తున్నామని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీని సీఎం జగన్ భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. జగన్ రాజకీయం అంటే అరాచకం.. దోచుకోవడం.. దాచుకోవడమేనని మండిపడ్డారు. 'ప్రజాగళం' యాత్రలో భాగంగా శనివారం గుంటూరు జిల్లాలోని పెదకూరపాడులో భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. చంద్రబాబు నాయుడు కు తెలుగు తమ్ముళ్లు బ్రహ్మరథం పట్టారు. ఈ సభలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు కూడా పాల్గొన్నారు.

2

## అవినీతి మాదాపూర్ ఎస్సై పట్టివేత

**లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన పోలీస్**

హైదరాబాద్, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :

లంచం తీసుకుంటూ మాదాపూర్ ఎస్సై రంజిత్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఈ కేసులో స్టేషన్ రైటర్ విక్రమ్‌ను కూడా అనిశా అధికారులు విచారిస్తున్నారు. మాదాపూర్ సాయినగర్‌లో లక్ష్మణ్ నాయక్ అనే వ్యక్తి ఇంటి నిర్మాణం చేపట్టాడు. అయితే, తన స్థలంలో ఇల్లు కడుతున్నాడంటూ ఆయనపై సుధ అనే మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన ఎస్సై రంజిత్.. ఆయన్ని పోలీస్‌స్టేషన్‌కు రావాలని ఫోన్ చేశారు. రూ. లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు. తన స్థలంలో ఇల్లు కట్టుకుంటే డబ్బులెందుకు ఇవ్వాలని లక్ష్మణ్ ఎదురు ప్రశ్నించారు. ఇవ్వకపోతే.. కూతురు, అల్లుడిపై కేసు నమోదు చేస్తామని ఆయన్ని బెదిరించారు. రూ.20 వేలు మాత్రమే ఇస్తానని చెప్పిన లక్ష్మణ్.. ఇదే విషయంపై అనిశా అధికారులకు ఫిర్యాదు చేశారు. గత రెండు రోజులుగా పోలీస్ స్టేషన్ సిబ్బందిపై నిఘా ఉంచిన అనిశా... లక్ష్మణ్ డబ్బులిస్తుండగా.. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## ములుగు జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్

- **ముగ్గురు మావోయిస్టుల హతం**

ములుగు, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :

వెంకటాపురం కర్రెగుట్ట వద్ద భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. అనంతరం ఘటనా స్థలం నుంచి తుపాకులు, ఇతర పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల వేళ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అందుకే అనుమానిత ప్రాంతల్లో తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలో భద్రతా సిబ్బందికి, మావోయిస్టులకు మధ్య కాల్పులు జరుగుతున్నాయి. వరంగల్‌కు సమీపంలో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మృతి చెందారు. వరంగల్‌కు ఆరు కిలోమీటర్ల దూరంలో కరిగుట్టలు వద్ద ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎదురుకాల్పుల్లో ముగ్గురు మృతి చెందారు. వారి వద్ద నుంచి ఒకే ఏకే 47, ఒక ఎల్‌ఎంజీ ఇతర పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మధ్య కాలంలో తెలంగాణ సరిహద్దుల్లో నిఘా పెరిగింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణకు వచ్చే పోయే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. దీంతో తరచూ కాల్పుల ఘటనలు జరుగుతున్నాయి. ఎన్నికల్లో పెద్ద ఎత్తున హింసాత్మక ఘటనలకు మావోయిస్టులు ఎ÷–లాన్ చేశారన్న అనుమానంతో తనిఖీలు సాగుతున్నాయి. రిక్రూట్‌మెంట్‌లు కూడా భారీగా జరుగుతున్నాయన్న సందేహాలు పోలీసుల్లో ఉన్నాయి.

## బిఆర్ఎస్‌ను తొక్కినట్లే.. బిజెపిని తొక్కుతాం

- నమో అంటే..నమ్మించి మోసం చేయడం
- ఇచ్చిన హామీలు అమలు చేయని మోడీకి ఓటెందుకు
- మద్దతు ధరలు ఇవ్వనందుకా...రైతులను కాల్చి చంపినందుకా ?
- ఉద్యోగాల పేరుతో మోసం చేసినందుకా..
- ఎందుకు బిజెపికి ఓటేయాలో ప్రజలు ఆలోచించాలి
- కెసిఆర్ ఇష్టం వచ్చినట్లే మాట్లాడితే చర్లపల్లిలో చిప్పకూడు ఖాయం
- తుక్కుగూడ సభలో ఘాటు విమర్శలు చేసిన సిఎం రేవంత్



4

## 14 ఏళ్ల కాలంలో ఒక్క మంచి పనయినా చేశారా

- చంద్రబాబు అంటే అబద్దాలు..మోసాలు ..కుట్రలు
- మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసే రకం బాబు
- పేదల పక్షాన మంచి చేస్తున్న నాకు..చెడుకు మధ్య పోటీ
- హామీలు నెరవేర్చిన జగన్‌నే ఆశీర్వదించండి
- నెల్లూరు జిల్లాలో మేమంతా సిద్ధం సభలో జగన్ పిలుపు

2





## వైసిపి పాలనలో అంధకారంలో రాష్ట్రం

- అక్రమంగా జేబులు నింపుకున్న వైసిపి నేతలు
- నంద్యాల పర్యటనలో నారా భువనేశ్వరి విమర్శలు

2

## నమాజ్ నుంచి వస్తున్న యువతిపై దాడి

- **వైకాపా తీరుపై మండిపడ్డ అచ్చన్నాయుడు**

అమరావతి, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :

నంద్యాలలో నమాజ్ చేసుకొని వస్తున్న ముస్లిం యువతిని వైసీపీ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి అవమానించడాన్ని టీడీపీ తీవ్రంగా ఖండిస్తుందని ఏపీ టీడీపీ చీఫ్ కింజరాపు అచ్చెన్నాయుడుఅన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింల పై దాడులు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ముస్లింల ద్రోహి జగన్ రెడ్డి అని, ముస్లింలపై జాతి అహంకారంతో జగన్ రెడ్డి అండ్ కో విర్రవీగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ముస్లింలను నమ్మకూడదు' అని ముస్లిం జాతిని అవమానించిన వైసీపీకి ఓటుతో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు.

## రాష్ట్రాన్ని అప్పులుపాలు చేసిన జగన్

- కొత్త ప్రభుత్వం గుక్కతిప్పకోలేనంతగా అప్పులు
- మాజీమంత్రి, టిడిపి నేత యనమల విమర్శలు

అమరావతి, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :

రాష్ట్రాన్ని అప్పులుపాలు చేశారంటూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాబోయే ప్రభుత్వాల అప్పులను కూడా జగనే చేయాలనుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి మరలా అధికారంలోకి వస్తే అధోగతేనంటూ వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. 2024-25 ఆర్థిక సంవత్సరం రెండవ రోజునే జగన్ రెడ్డి ఆర్బీఐ నుంచి రూ.4 వేల కోట్లు అప్పులు తెచ్చారన్నారు. 2023-24లో ఆర్బీఐ నుంచే కేవలం మంగళవారం అప్పులే రూ.70 వేల కోట్లు చేశారన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం రోజుకు రూ.257 కోట్లు చొప్పున మొత్తం రూ.93,805 కోట్లు బహిరంగ మార్కెట్ అప్పులు చేసిందని వివరించారు. శాసనసభకు చెప్పి చేస్తామన్న అప్పులు ఇవి రెండింతలు ఎక్కువ అని అన్నారు. రాబోయే ప్రభుత్వాల అప్పులను కూడా జగన్ రెడ్డే చేయాలనుకుంటున్నారన్నారు. ఎన్నికల కోడ్ (ఇ్గ÷ఇబితినీని అనీటు) ఉండగానే 2024-25 ఆర్థిక సంవత్సరం అప్పులలో రూ.20 వేల కోట్లు జూన్ 4 లోపే చేసేయాలని కేంద్రం నుంచి అనుమతులు తెచ్చుకున్నారని అన్నారు. రాష్ట్రాన్ని ఆర్థిక అధోగతి పాలుకాకుండా కాపాడుకోవాలంటే జగన్ రెడ్డిని ఓడించాల్సిందే అని స్పష్టం చేశారు. అప్పులతో కొనసాగే సంక్షేమ రాజ్యం ఎప్పటికైనా కూలిపోక తప్పదన్నారు. పేదలను సుస్థిరాభివృద్ధి వైపు నడిపించాలంటే అభివృద్ధితో కూడిన సంక్షేమం అందించే కూటమిని గెలిపించాలని యనమల రామకృష్ణుడు కోరారు.

## తుక్కుగూడ సభలో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

హైదరాబాద్, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :

తెలంగాణలో అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగింది. గత ఏడాది సెప్టెంబర్ లో 6 గ్యారంటీలు ప్రకటించిన తుక్కుగూడలోనే కాంగ్రెస్ మరో సభ నిర్వహిస్తోంది. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేసేందుకు అంతా సిద్ధం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ఢిల్లీ నుంచి విమానంలో శంషాబాద్ చేరుకున్నారు. ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరి కాంగ్రెస్ తుక్కుగూడలో నిర్వహిస్తోన్న జన జాతర సభకు రాహుల్ గాంధీ హాజరయ్యారు. తుక్కుగూడ వేదికగా రాహుల్ గాంధీ తెలంగాణలో లోక్ సభ ఎన్నికలకు శంఖారావం పూరించారు. సార్వత్రిక ఎన్నికల కోసం కాంగ్రెస్ మేనిఫెస్టోను రాహుల్ గాంధీ విడుదల చేశారు. ఇందులో రాష్ట్రానికి సంబంధించి 23 అంశాలను పేర్కొన్నారు. తెలుగులో వీటిని ముద్రించారు. సిఎం రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్, శ్రీధర్ బాబు తదితరుల సమక్షంలో దీనిని విడుదల చేశారు. తుక్కుగూడ సభకు భారీగా జనం హాజరయ్యారు.

## వైసిపి పాలనలో అంధకారంలో రాష్ట్రం

- అక్రమంగా జేబులు నింపుకున్న వైసిపి నేతలు
- నంద్యాల పర్యటనలో నారా భువనేశ్వరి విమర్శలు

నంద్యాల, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :

వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అంధకారంగా మార్చారని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి మండిపడ్డారు. అక్రమ దారిలో వైసీపీ నేతలు జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. అక్రమార్జన సొమ్మును విదేశాల్లో దాచుకుంటున్నారని విమర్శించారు. నంద్యాల జిల్లాలో పర్యటిస్తున్న ఆమె వైసీపీ నేతల వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న మిస్బ కుటుంబాన్ని పరామర్శించారు. నంద్యాల అంటే తనకు జ్ఞానాపురం నుంచి చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన విధానమే గుర్తుకొస్తుందన్నారు. చంద్రబాబు ఏ తప్పూ చేయలేదని కానీ అక్రమంగా ఆధారాలు లేకుండా అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ వేధింపులతో షేక్ అబ్దుల్ సలాం కుటుంబం సూసైడ్ చేసుకున్న ఘటనను తాను మరిచిపోలేదని తెలిపారు. నూనెపల్లి గ్రామంలోని 21వ వార్డులో రైల్వే ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల అనేక మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు టీడీపీ పాలనలో 80టీఎంసీ నీళ్లను రాయలసీమకు వదిలితే వైసీపీ అధికారంలోకి వచ్చాక నీటి కొరత ఏర్పడిందన్నారు. 80శాతం వక్ఫ్ బోర్డు భూములను వైసీపీ నేతలు ఆక్రమించేశారని ఆరోపించారు. దాదాపు 30 వేల ఎకరాలను భూ కబ్జాలు చేశారని వెల్లడించారు. టీడీపీ హయాంలో షరీఫ్ ను శాసనమండలి ఛైర్మన్ గా నియమించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రతి పథకాన్ని రద్దు చేసి పేదలకు అన్యాయం చేసిందని భువనేశ్వరి ఫైర్ అయ్యారు. చంద్రబాబు మరో ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే అమరావతి, పోలవరం ప్రాజెక్టులు పూర్తయ్యేదన్నారు. కాగా.. భువనేశ్వరిని కలిసేందుకు భారీగా టీడీపీ కార్యకర్తలు, ప్రజలు తరలివస్తున్నారు. నారా చంద్రబాబు అరెస్ట్‌తో పలువురు ఆ పార్టీ అభిమానులు గుండెపోటుతో మృతి చెందిన విషయం విదితమే. ఈ నేపథ్యంతో బాధితులను పరామర్శించటానికి నారా భువనేశ్వరి నిజం గెలవాలి పరామర్శ యాత్ర నిర్వహిస్తున్నారు.

# కేంద్రంలో మళ్లీ ఎన్డీఏదే అధికారం





- జగనాసురుడిని అంతమొందించడమే లక్ష్యం
- ఇసుకాసురుడిని సంహరించేందుకు కలసి రావాలి
- రావణుడి అంతం కోసమే కలసికట్టుగా పోరాడుతున్నాం
- రాష్ట్ర అభివృద్ధి కోసమే బిజెపితో పొత్తులు
- పల్నాడు జగనళం సభలో చందరబాబు వెల్లడి
- లావు శ్రీకృష్ణదేవరాయులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు

పల్నాడు, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :

రాష్ట్రంలో రావణాసురుడిని అంతం చేసేందుకే బీజేపీతో కలిసి ముందుకెళ్తు న్నామని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీని సీఎం జగన్ భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. జగన్ రాజకీయం అంటే అరాచకం.. దోచుకోవడం.. దాచుకోవడమేనని మండిపడ్డారు. 'ప్రజాగళం' యాత్రలో భాగంగా శనివారం గుంటూరు జిల్లాలోని పెదకూరపాడులో భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. చంద్రబాబు నాయుడు కు తెలుగు తమ్ముళ్లు బ్రహ్మరథం పట్టారు. ఈ సభలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు కూడా పాల్గొన్నారు. జగన్ అనాలోచిత చర్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ధ్వజమెత్తారు. కేంద్రంలో మళ్లీ వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో మళ్లీ బీజేపీ వస్తుంది కాబట్టే.. ఆ పార్టీతో కలిశానని చంద్రబాబు స్పష్టం చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసింది తమ కోసం కాదని రాష్ట్రం క్షేమం కోసమని చెప్పారు. రావణాసురుడిని చంపేందుకు వానర సైన్యమంతా కలిసిందని ఆక్షేపించారు. రాముడు దేవుడు అయినప్పటికీ వానరులతో కలిసి పోరాడారని చెప్పారు. వైసీపీ దోపిడీ దొంగలు కృష్ణా నది మీదనే రోడ్డు వేశారని విరుచుకుపడ్డారు. ఇసుకాసురుడిని అంతం చేసి పేదలకు ఉచితంగా ఇసుక పంపిణీ చేస్తామని తెలిపారు. ఆనాడు తాను చేసిన కృషితో ఇవాళ హైదరాబాద్ నంబర్‌వన్‌గా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రం సహకారం అవసరమన్న సదుద్దేశంతో భాజపాతో పొత్తు పెట్టుకున్నామని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఈ ఐదేళ్లలో రాష్ట్రంలో అనేక అరాచకాలు జరిగాయి. ముస్లింలపై అనేక దాడులు జరిగాయి. ముస్లిం మహిళలు, బాలికలను వైకాపా నేతలు వేధించారు. ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు అలాగే ఉంటాయని హామీ ఇస్తున్నా. 2014లోనూ భాజపాతో తెదేపా కలిసే ఉంది. 2014-2019 మధ్య ముస్లింలకు ఏమైనా అన్యాయం జరిగిందా? రాష్ట్రంలో ముస్లింల రక్షణకు నేను హామీ ఇస్తున్నా. జాబు కావాలంటే చంద్రబాబు మళ్లీ రావాలి. గంజాయి కావాలంటే జగన్ ఉండాలి. ఏపీ నుంచి ఎంతోమంది అమెరికాకు వెళ్లారు. తెలుగువాళ్లు అమెరికా వెళ్లేలా ఫౌండేషన్ వేసింది ఎవరు? పోలవరం ప్రాజెక్టును నేనే 72 శాతం పూర్తి చేశాను. ఈ ఐదేళ్లలో పోలవరం మిగతా పనులు ఏమాత్రం చేయలేదు. యువత కంటే నా ఆలోచనలు 20 ఏళ్లు ముందుంటాయి. ఆనాడు నేను చేసిన కృషితో ఇవాళ హైదరాబాద్ నంబర్ వన్‌గా ఉంది. తెదేపా అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలు ఇప్పిస్తా. తెదేపా గెలిస్తే.. పెదకూరపాడులో ఐటీపార్కు ఏర్పాటుచేస్తా అని చంద్రబాబు అన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే ఎన్డీయేను గెలిపించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. సంపద సృష్టించి అందరికీ పంచే పార్టీ తెదేపా. కొరియా నుంచి ఏపీకి కియా సంస్థ తీసుకొచ్చా. అమరరాజా కంపెనీని వేధిస్తే అది తెలంగాణకు వెళ్లిపోయింది. తెదేపా అమలుచేసే సూపర్ సిక్స్‌తో మీ జీవితాలు మారతాయి. తల్లికి వందనం కింద మహిళలకు ఏడాదికి రూ.15వేలు ఇస్తాం. కుటుంబంలో ఎంతమంది ఉన్నా.. అందరికీ ఈ పథకం వర్తింపజేస్తాం. పేదలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణసౌకర్యం కల్పిస్తాం. ప్రతీ ఇంటికీ నల్లా ద్వారా మంచినీరు సరఫరా చేస్తాం. జగన్ రూ.10 ఇచ్చి రూ.100 తీసుకుంటున్నారు. పింఛన్ల పంపిణీలో జగన్ శవరాజకీయాలు చేస్తున్నారు. ఇంతమంది సచివాలయ ఉద్యోగులు పింఛన్లు ఇవ్వలేరా? ఎన్డీయే గెలిస్తే.. రూ.4వేల పింఛన్ ఇస్తాం అని చంద్రబాబు అన్నారు. తల్లి కాంగ్రెస్, పిల్ల కాంగ్రెస్ కలిసి కొత్త నాటకం ఆడుతున్నాయి. కుమారుడికి ఏపీ, కుమార్తెకు తెలంగాణ రాసిచ్చానని ఒక తల్లి చెప్పారు. ఆ తల్లి తన ఇద్దరు పిల్లలకే న్యాయం చేయలేదు. రాష్ట్రానికి ఏం చేస్తారు. పిల్ల కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లు చీల్చాలని తల్లి కాంగ్రెస్ నాటకం ఆడుతోంది. ఆడపిల్లకు అన్యాయం జరిగితే ఇంట్లో తేల్చుకోవాలి. ఎన్డీయేకు పడే ఓట్లు చీల్చాలని వాళ్లు నాటకం ఆడుతున్నారని చంద్రబాబు అన్నారు. ఇది గమనించాలని అన్నారు. శ్రీకృష్ణదేవరాయలను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. యువకుడైన రాయలు ఎంతో చురుకైన వ్యక్తని అన్నారు.

## 14 ఏళ్ల కాలంలో ఒక్క మంచి పనయినా చేశారా

నెల్లూరు, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :

అబద్దాలు, మోసం, కుట్రలన్నీ కలిపితే చంద్రబాబు అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. ఇది మంచికి, మోసానికి మధ్య జరుగుతున్న యుద్ధమని , మీరంతా సిద్దామా అని సిఎం జగన్ అన్నారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా 9వ రోజు శనివారం సాయంత్రం నెల్లూరు జిల్లా కావలి నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. మోసం చేయడమే అలవాటుగా పెట్టుకున్న చంద్రబాబుకు, ప్రజలకు మధ్య యుద్ధం అని, పెత్తందార్ల పక్షాన చంద్రబాబు ఉంటే, పేదల పక్షాన మీ బిడ్డ జగన్ ఉన్నాడని తెలిపారు. సినిమా విలన్ క్యారెక్టర్లు అన్నీ కలిపితే చంద్రబాబు అని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. మోసం, అబద్దాలు, వెన్నుపోటు, కుట్రలు కలిపితే చంద్రబాబు అని అన్నారు. కావలిలో జన ప్రభంజనం కనిపిస్తోందని చెప్పారు. మోసగాళ్ల కూటమికి వ్యతిరేకంగా ఈ జిల్లా సిద్ధమంటోందని అన్నారు. విపక్షాల కుట్రలు, కుతంత్రాలు ఛేధించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు మోసం చేసే చంద్రబాబు, ప్రజలకు మధ్య యుద్ధమని జగన్ అన్నారు. ఈ యుద్ధంలో తాను ఎప్పుడూ ప్రజల పక్షమేనని స్పష్టం చేశారు. మోసగాళ్లంతా చంద్రబాబు పక్షమేనని పేర్కొన్నారు. సినిమా విలన్ క్యారెక్టర్లు అన్నీ కలిపితే చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. మోసం, అబద్దాలు, వెన్నుపోటు, కుట్రలు కలిపితే చంద్రబాబు అని విమర్శించారు. విశ్వసనీయత, ధర్మాన్ని గెలిపించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పేదలకు చంద్రబాబు చేసిన ఒక్క మంచి పనిచెప్పాలని జగన్ సవాలు విసిరారు. చంద్రబాబు పేరు చెబితే ఒక్క పథకమైనా గుర్తొస్తుందా? అని నాలుగు నెలలుగా ప్రశ్నిస్తున్నానని జగన్ తెలిపారు. వీటికి చంద్రబాబు సమాధానం చెప్పడం లేదని చెప్పారు. చంద్రబాబు మూడుసార్లు రంగు రంగుల మేనిఫెస్టో చూపించారని విమర్శించారు. ఒక్కసారైనా హామీలు అమలు చేశానని చెప్పారా? అని ప్రశ్నించారు. ఎన్నికల తర్వాత చంద్రబాబు మేనిఫెస్టోను పట్టించుకోరని విమర్శించారు. మేనిఫెస్టో చూపించే దమ్ము, ధైర్యం ఉందా అని చంద్రబాబును ప్రశ్నించారు. మేనిఫెస్టోల కనీసం 10 శాతమైనా అమలు చేశారా అని నిలదీశారు. చంద్రబాబు ఈ ప్రశ్నలకు ఎప్పటికీ సమాధానం చెప్పలేదని విమర్శించారు.ప్రజలతో చంద్రబాబుది అతకని బంధం అని జగన్ అన్నారు. 14 ఏండ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు మార్క్ ఏంటి అని ప్రశ్నించారు. మోసాలు, వెన్నుపోట్లతో చంద్రబాబు 14 ఏండ్లు సీఎంగా ఉన్నారని విమర్శించారు. ఇప్పటికీ చేసిన పనులు చెప్పుకునే దమ్ము చంద్రబాబుకు లేదని అన్నారు. మంచి చేసి ఉంటే 3 పార్టీలతో పొత్తు ఎందుకు అని ప్రశ్నించారు. అందరి ప్రయోజనాలు రక్షించు కునేందుకు, మంచిని కొనసాగించేందుకు మీరంతా సిద్ధమా?. ఈ యుద్ధంలో నేను ఎప్పుడూ పేదల పక్షమే. మోసగాళ్లంతా కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారు. మంచి చేసిన మనకు మద్దతిచ్చేందుకు మీరంతా సిద్ధమా?. మరో 5 వారాల్లోనే ఎన్నికలు జరగబోతున్నాయి. పేదల భవిష్యత్‌ను నిర్ణయించేది ఈ ఎన్నికలే. మీ బిడ్డ హయాంలో ప్రతి ఇంటికి మంచి జరిగింది. జరిగిన మంచి కొనసాగించేందుకు మీరంతా సిద్ధమా?' అంటూ ప్రజలను ఉద్దేశించి అన్నారు. 14 ఏళ్లు సిఎంగా చేశానని చెప్పుకుంటున్న చంద్రబాబు పేరు చెప్తే ఒక పథకం కూడా గుర్తుకురాదు. బాబు పేరు చెప్తే పేదలకు చేసిన మంచి ఒక్కటి లేదు. మ్యానిఫెస్టో కాపీలు చూపించే దమ్ము, దైర్యం చంద్రబాబుకు ఉందా అని ప్రశ్నించారు. 30 ఏళ్ల క్రితమే సీఎంగా చేసిన చంద్రబాబు.. నా గతాన్ని చూసి ఓటేయండి అని అడగలేరు. మ్యానిఫెస్టోలోని 10 శాతం హామీలైనా అమలు చేశానని చెప్పే ధైర్యం చంద్రబాబుకు ఉందా అంటూ సీఎం జగన్ ప్రశ్నించారు. ప్రజలకు సమాధానం చెప్పే ధైర్యం కూడా చంద్రబాబుకు లేదు. చంద్రబాబు అభివృద్ధి చేసి ఉంటే పొత్తు ఎందుకు?. ఎన్నికలొస్తే ప్రజలను మభ్యపెడుతూ ముందుకొస్తాడు. బెంజ్ కారు, బంగారం ఇస్తానంటూ మభ్య పెడతాడు. పేదవాడికి మంచిచేసానని ఏరోజైనా చంద్రబాబు చెప్పగలిగాడా?. నా ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పలేదు అంటూ దెప్పిపొడుపులు పొడిచారు.

## బిఆర్ఎస్‌ను తొక్కినట్లే..బిజెపిని తొక్కుతాం

హైదరాబాద్, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి పడుతుందని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. కార్యకర్తల చెమట చిందించడం వల్ల తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని గుర్తుచేశారు. బిఆర్ఎస్‌ను తొక్కినట్లే బిజెపిని కూడా తొక్కాలన్నారు. పదేళ్లుగా ప్రధాని పదవిలో ఉన్న మోడీ..మరోమారు ఎందుకు ప్రధాని కావాలని అడిగారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వనందుకా..రైతులపై కాల్పులు జరిపినందుకా అంటూ విమర్శలు గుప్పించారు. తుక్కుగూడలో జరిగిన జన జాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. గోదావరి, కృష్ణా నది పోటెత్తి సునామీ సృష్టిస్తే ఎలా ఉంటుందో తుక్కుగుడ అలా కనిపిస్తోందని కార్యకర్తలను రేవంత్ రెడ్డి ఉత్తేజ పరిచారు. తమపై గుజరాత్ ఆధిపత్యం నడవదని తేల్చిచెప్పారు.ఉద్యోగాల పేరుతో బీజేపీ మోసం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రైతులను చంపినందుకు బీజేపీకి ఓటేయాలా? మతాల మధ్య చిచ్చు పెట్టినందుకు వేయాలా..? అని రేవంత్ అడిగారు. ఉత్తర, దక్షిణ భారత దేశాల మధ్య చిచ్చు పెట్టి మరోసారి అధికారంలోకి వద్దామని మోదీ చూస్తున్నారని ఆరోపించారు. హైదారాబాద్‌లో వరదలు వస్తే ప్రధాని మోదీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. మోదీకి తెలంగాణ అంటే చిన్న చూపు అని వివరించారు. నమో అంటే కొత్త అర్థం చెప్పారు. నమ్మితే మోసం పోవడం ఖాయం అన్నారు. బీజేపీని బొంద పెట్టే వరకు నిద్రపోవద్దని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణలో ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఎలా ఓడించారో.. బీజేపీని అలాగే ఓడించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని.. జూన్ 9న ఢిల్లీలో మువ్వన్నెల జెండా ఎగరాలని అన్నారు. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని.. వారి కష్టం వల్లే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని పేర్కొన్నారు. 'కేసీఆర్ పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్నారు. బీఆర్ఎస్ హయాంలో వందేళ్ల విధ్వంసం సృష్టించారు. వారు ఏం మాట్లాడినా చూస్తూ ఊరుకుంటాం అని కేసీఆర్ అనుకుంటున్నారు. అలా ఊరుకోవడానికి నేను జానారెడ్డిని కాదు.. రేవంత్ రెడ్డిని. ఎలా పడితే అలా మాట్లాడితే కేసీఆర్ ను జైల్లో పెడతాం. ఆయనకు చెర్లపల్లి జైలులో చిప్పకూడు తినిపించడం ఖాయం. నువ్వు పేదలకు డబుల్ బెడ్ రూం ఇళు కట్టివ్వలేదు. నేను మాత్రం నీకు తప్పకుండా చెర్లపల్లి జైలులో డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తా. ఆయన కాలు విరిగింది. కూతురు జైలుకెళ్లారని జాలి చూపించాం అన్నారు. బిడ్డ, కొడుకు, అల్లుడు, ఆయన అందరూ కలిసి ఉండేలా ఇల్లు కట్టిస్తానని అన్నారు. ఏది పడితే అది మాట్లాడితే చూస్తూ ఊరుకోనని కేసీఆర్‌కు రేవంత్ వార్నింగ్ ఇచ్చారు. కరీంనగర్ సభలో కేసీఆర్ మాట్లాడిన మాటలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి భాష ఇలాగే ఉంటుందా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కార్యకర్తలు తలచుకుంటే కేసీఆర్ బయట తిరగలేరని తీవ్రంగా హెచ్చరించారు. కేసీఆర్‌కి కష్టం వచ్చిందని మానవత్వంతో మౌనంగా ఉన్నామన్నారు. ఢిల్లీ నుంచి రాష్ట్రానికి నిధులు కావాలంటే రాష్ట్రంలో 14 మంది ఎంపీలను గెలిపించాలి.' అని రేవంత్ పేర్కొన్నారు. తమ పాలన నచ్చితే పార్లమెంట్ ఎన్నికల్లో 14 ఎంపీ స్థానాల్లో గెలిపించాలని కోరారు.

# ప్రజా సమస్యలు తెలుసుకొంటూ ప్రచారంలో దూసుకుపోతున్న టీడీపీ









- **టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తాం**

**పెద్దకడబూరు, ఏప్రిల్ 06 (శ్రీచక్ర) :**

ఎన్నికల ప్రచారంలో మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి తరుపున టీడీపీ నేతలు దూసుకొనిపోతున్నారు. పెద్దకడబూరు మండలంలోని చిన్నకడబూరు గ్రామంలో శనివారం మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి తరుపున టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ యువనేత రామకృష్ణారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న, గ్రామ నాయకులు గోనుమాను నరసన్న, కలుగొట్ల లక్ష్మన్న, జనసేన పార్టీ నేతలు గణేష్, సుభాన్, వెంకటేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన టీడీపీ నేతల ముందు గ్రామంలోని డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీటి సమస్యలతో మహిళలు ఏకరువు పెట్టారు. 20 కుటుంబాలకు ఒక కొళాయి ఉందని, బిందెడు నీళ్ల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొందని, డ్రైనేజీలోని మురుగు నీటిలో ఉన్న కొళాయి వద్దే తాగునీరు పట్టుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని మహిళలు చెప్పారు. అలాగే డ్రైనేజీ నిర్మాణం లేక మురుగు నీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతుందని, దీంతో ఇబ్బందులు పడుతున్నామని మహిళలు మొరపెట్టుకొన్నారు. కొన్ని కాలనీలకు రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం లేక ఇళ్ల ముందే మురుగు నీరు ప్రవహిస్తుందని తెలిపారు. టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డికి ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని, టీడీపీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే గ్రామంలో నెలకొన్న సమస్యలను మీ బిడ్డగా పరిష్కారిస్తారని హామీ ఇచ్చారు. అంతేకాకుండా టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాల ద్వారా అందరికీ లబ్ధి చేకూరుతుందని వివరించారు. 15 ఏళ్లుగా ఎమ్మెల్యే ఉన్న బాలనాగిరెడ్డి చిన్నకడబూరు గ్రామానికి చేసిందేమీ లేదని, అలాంటి బాలనాగిరెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఓడించాలని పిలుపునిచ్చారు. టీడీపీ నాయకులకు ఎన్నికల ప్రచారంలో మహిళల నుంచి విశేష స్పందన లభించింది.

**చిన్నకడబూరు నుండి టీడీపీకి వెయ్యి మెజారిటీ తెస్తాం..**

చిన్నకడబూరు గ్రామం నుండి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డికి వెయ్యి మెజారిటీ తెస్తామని టీడీపీ గ్రామ నాయకులు గోనుమాను నరసన్న, కలుగొట్ల లక్ష్మన్న స్పష్టం చేశారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా ఉన్న బాలనాగిరెడ్డి గ్రామ సమస్యలను పరిష్కరించలేదని ఆరోపించారు. అలాగే గ్రామ సర్పంచ్ గానీ, జెడ్పీటీసీ గానీ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య, డ్రైనేజీ, సీసీ రోడ్ల సమస్యలను పట్టించుకోక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ నేతలకు ఓటుతో బుద్ధి చెప్పడానికి గ్రామ ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాలపల్లి లక్ష్మన్న, మునెప్ప, సుక్క నరసన్న, నాగిరెడ్డి, డొళ్ల రామాంజనేయులు, ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం



**పెద్దకడబూరు, ఏప్రిల్ 06 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబలం గ్రామంలో జెడ్పీ పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ బొడ్డన్న మనవరాలు జూలీ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీటీసీ యల్లప్ప, వైసీపీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బ్రహ్మయ్య, వైసీపీ నాయకులు ఉసేనప్ప, ఈరన్న, వీరేష్, తాయన్న, మల్లయ్య, బండప్ప, రేణుకప్పలు జూలీ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తరుపున మట్టి ఖర్చులకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

## ప్రచారం ముమ్మరం చేసిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితారెడ్డి





**కల్లూరు, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :**

కల్లూరు అర్బన్ 19వ వార్డ్ అపూర్వ అపార్ట్ మెంట్, యం యస్ 9 అపార్ట్‌మెంట్‌లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బాబు "సూపర్ సిక్స్ డోర్ టు డోర్" కార్యక్రమం లో ఇంటింటికి తిరిగి ప్రజలకు సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తు,మీ అమూల్యమైన రెండు ఓట్లు ఒకటి ఎమ్మెల్యే అభ్యర్థికి, రెండవది ఎంపీ అభ్యర్థికి సైకిల్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరుతున్న మాజీ ఎమ్మెల్యే పాణ్యం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి. ఈ కార్యక్రమంలో అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి,తెలుగు యువత రాష్ట ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, అర్బన్ వార్డుల,అర్బన్ నాయకులు పల్లె రఘునాథ్ రెడ్డి, పెరుగు దుర్గాప్రసాద్ రెడ్డి, కట్ట వెంకటరెడ్డి,అరుణ్ కుమార్ రెడ్డి,మాంద్ర నరేంద్రనాథ్ రెడ్డి, సీమ ప్రసాద్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి,జగదీష్ రెడ్డి, వార్డ్ నాయకులు,విజయ్ యాదవ్,టీచర్ జగదీశ్, న్యాయ విభాగం రాష్ట్ర కార్యదర్శి నాగముణి తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరత్వానికి నివాళులు అర్పించిన అధికారులు

- **2010లో మావోయిస్టు ఎదురుకాల్పుల్లో అమరుడైన సిఆర్పీఆప్ జవాన్ మద్దికుంట చంద్రమౌళీశ్వరరెడ్డి**
- **దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసి చిరస్మరణీయంగా నిలవడం అభినందనీయం**




**ఓర్వకల్, ఏప్రిల్ 6(శ్రీచక్ర):**

కర్నూలు జిల్లా , ఓర్వకల్లు కు చెందిన సిఆర్పీఫ్ జవాను ఎంసిఎం రెడ్డి చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో దంతెవాడ జిల్లాలో మావోయిస్టుల ఎదురు కాల్పులలో ఏప్రిల్ 6వ తేది 2010లో హెడ్ కానిస్టేబుల్ హెూదాలో వీరమరణం పొందాడు. ఆయన దేశానికి చేసిన సేవలను, వీర మరణాన్ని గుర్తు చేసుకుంటూ జవాన్ చదువుకున్న ఓర్వకల్లు పాఠశాలలో శనివారం అమవీరుని కి శ్రద్దాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు జవాను యొక్క వీరత్వాన్ని కొనియాడారు. అతని అమరత్వాన్ని సంస్మరించుకున్నారు. అమరుడైన వీర జవాను ఓర్వకల్లు మద్దికుంట చంద్రమౌళీశ్వర రెడ్డి జీవితాన్ని అమరత్వంలో ఆదర్శంగా తీసుకోవాలని ఓర్వకల్లు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రూప్ సెంటర్ సీ ఆర్ పీఫ్, హైదరాబాద్, కర్నూలు సివిల్ పోలీసు అడ్మినిస్ట్రేషటర్ వారి సహాకారంతో ఓర్వకల్లు జిల్లా పరిషత్ హై స్కూల్ లో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీ అర్ పి ఫ్ అసిస్టెంట్ కమాండెంట్ మల్లే శివనాగరాజు, కల్లూరు ఎమ్మార్వో మునివేలు, ఓర్వకల్లు ఎమ్మార్వో నటరాజ్, ఓర్వకల్లు ఎమ్ పి డి ఓ మల్లేశ్వరి, ఓర్వకల్లు జిల్లా పరిషత్తు హై స్కూల్ రామచంద్రారెడ్డి, జవాను ఎమ్ సి ఎమ్ రెడ్డి భార్య సరస్వతమ్మ, ఓర్వకల్లు ఎఎస్సై ఎమ్.డి గౌస్ , గ్రామ పెద్దలు, బంధువులు పాల్గొన్నారు.

## టి.జి భరత్‌కు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ సమీప బంధువు ఉమర్ ఆలీఖాన్



**కర్నూలు, ఏప్రిల్ 6(శ్రీచక్ర) :**

కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్‌కు వైసీపీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ సమీప బంధువు ఉమర్ ఆలీఖాన్ సంపూర్ణ మద్దతు తెలిపారు. శనివారం మౌర్య ఇన్‌లోని టి.జి భరత్ కార్యాలయంలో ఉమర్ ఆలీఖాన్ తన బృందంతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉమర్ ఆలీఖాన్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టి.జి భరత్‌కు ప్రతి ఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని కోరారు. టి.జి భరత్ గెలుపు కోసం తాను, తన బృందం కష్టపడతామన్నారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ కర్నూల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే 6 గ్యారెంటీలను ఐదేళ్లలో అమలు చేస్తానని హామీ ఇచ్చారు. పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని చెప్పారు. ప్రతి 6 నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఇప్పటికే ఎంతో మంది యువతీ, యువకులకు జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. తన ఆరు గ్యారెంటీలు ఐదేళ్లలో చేయని పక్షంలో 2029 ఎన్నికల్లో పోటీయే చేయనన్నారు. ఇక తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. మొదటిసారి ఓటు వేసే వారంతా మంచి వ్యక్తినైన తనకు ఓటు వేసి గెలిపించాలని టి.జి భరత్ కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు రాంబో, తదితరులు పాల్గొన్నారు.

## నన్నూరు గ్రామాన్ని సందర్శించిన నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి



**ఓర్వకల్లు, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :**

ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో రైతులు ఎస్. న్యామత్ ఖాన్, అయూబ్ ఖాన్, ఉష్మాన్ బాషా,కి చెందిన 100 పైపులు మరియు గడ్డివాములు దగ్ధం అవడంతో సంఘటన స్థలనికి వెళ్లి సందర్శించి,రైతులను పరామర్శించిన టీడీపీ సీనియర్ నాయకులు,నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ గౌరు వెంకట రెడ్డి.

# జన్మభూమి రుణం తీర్చుకునే అవకాశం కల్పించండి






- ఐదు గ్యారంటీలను పూర్తి చేస్తేనే తిరిగి మీ ముందుకు వస్తాను
- డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

**పామూరు, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :**

రానున్న 30 రోజులు ఎంతో కీలకమని ఈ 30 రోజులు నా కోసం ,తెలుగుదేశం పార్టీ కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం పనిచేస్తే రాబోవు ఐదు సంవత్సరాలు మీకోసం పనిచేస్తానని స్పష్టం చేసిన కనిగిరి తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి. శుక్రవారం స్థానిక అనిల్ గార్డెన్స్ నందు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు యువ నాయకులు పిడుగు శ్రీనివాసులు, కాపు నాయకులు వాయినేని రాఘవల ఆధ్వర్యంలో సుమారు 200 మందికి పైగా యువకులు, 50 మంది జీప్ డ్రైవర్లు, పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ కనిగిరి లాంటి వెనుకబడిన ప్రాంతంలో విద్యా ఉద్యోగ అవకాశాలు లేక పొట్ట చేతున పెట్టుకొని పక్క రాష్ట్రాల్లో ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఈ ప్రాంతం వాళ్లు జీవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదే ఈ ప్రాంతంలో ట్రిబుల్ ఐటీ, నిమ్జ ప్రాజెక్ట్, వెలుగొండ ప్రాజెక్టు, రైల్వే లైను, తాగునీరు సాగు నీరు కు అవకాశాలు కల్పిస్తే ప్రజలంతా ఇదే ప్రాంతంలో విద్య ఉద్యోగ అవకాశాలు చేసుకుంటూ హాయిగా జీవిస్తారని ఆయన అన్నారు. కనిగిరి నియోజకవర్గం నుంచి సుమారు 60 వేల మంది పైచిలుకు ఓటర్లు ఇతర ప్రాంతాల్లో జీవిస్తున్నారంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో ఒకసారి ఆలోచించాలని అన్నారు. అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్ ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మార్చిన ఘనత వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. చదువుకున్న వ్యక్తికి ఉద్యోగం కల్పిస్తే అతని మీద ఆధారపడ్డ వాళ్ల కుటుంబం అంతా క్షేమంగా ఉంటుందని, అలాకాకుండా వాళ్లకు 1000, 2000 ఇస్తే వాళ్లు అభివృద్ధి ఎలా చెందుతారని ఆయన ప్రశ్నించారు. నన్ను నమ్మండి నేను హామీ ఇస్తున్న ఐదు పథకాలను మీ చెంతకు తీసుకురాలేకపోతే మరొకసారి మిమ్మల్ని ఓటు అడగనని స్పష్టం చేశారు. పిడుగు శ్రీనివాసులు వాయినేని రాఘవలు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీలో చేరిన కాపు నాయకులు మాట్లాడుతూ 2019లో ఒక్కసారి అవకాశం ఇవ్వండి అన్న జగన్ మోహన్ రెడ్డి నీ నమ్మి రాష్ట్ర ప్రజలు కుల మతాలకతీతంగా 151 స్థానాలు ఇచ్చారని, కానీ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో రాక్షస పరిపాలన కొనసాగిస్తూ, పూర్తిగా అభివృద్ధిని మర్చిపోయి, ధన సంపాదనే లక్ష్యంగా ఐదేళ్లపాటు పరిపాలన కొనసాగించారని ఇలాంటి ప్రభుత్వాన్ని అందరూ సంఘటితమై ఇంటికి సాగనంపాలని వారు సూచించారు. ఇప్పటికే పెరిగిన నిత్యావసరాల ధరలతో, బంగారంతో పోటీపడుతున్న ఇసుకతో భవన నిర్మాణ రంగం కుదేలైందని అన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ ఆలోచించి రాష్ట్ర భవిష్యత్తు యువత భవిష్యత్తు బాగుపడాలంటే నారా చంద్రబాబు నాయుడు లాంటి అనుభవజ్ఞుడు ముఖ్యమంత్రి కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారన్నారు. కనిగిరి నుంచి డాక్టర్ ఉగ్ర ను భారీ మెజారిటీ లో గెలిపించడంలో మా వంతు కృషి చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, బిజెపి నాయకులు, టిడిపి నాయకులు, పిడుగు శ్రీను, రాఘవ ల బంధుమిత్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధి వైసిపి ప్రభుత్వానికే సాధ్యం

- గడపగడపకు సంక్షేమం అందించిన ఘనత జగనన్నదే
- దద్దాల మంజు భార్గవి, గంగసాని లక్ష్మి, గాయకవాడ సుభాషిణి

**పామూరు, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :**




రాష్ట్రంలో పేద మధ్యతరగతి కుటుంబాలు గడచిన ఐదేళ్ల కాలంలో జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలతో అభివృద్ధి పదాన నడుస్తున్నాయని దద్దాల మంజు భార్గవి, పామూరు ఎంపీపీ గంగసాని లక్ష్మి, జిల్లా మహిళా కార్యదర్శి గాయకవాడ సుభాషిణి అన్నారు. ఇంటింటికి వైసీపీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పాత స్టేట్ బ్యాంక్ రోడ్డు నందు ప్రతి గడపకు వారు వెళ్లి జగనన్న అందిస్తున్న



సంక్షేమాలను, నవరత్నాలను మహిళలకు వివరిస్తూ, రాబోవు ఎన్నికల్లో కనిగిరి నుంచి దద్దాల నారాయణ యాదవ్ ను ఎమ్మెల్యేగా గెలిపించాలని వారు సూచించారు. జగనన్న మరొకసారి ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు సకాలంలో అందుతాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన ఆకుపాటి యువ సైన్యం సభ్యుడు బండి రమేష్



**పామూరు, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :**

పట్టణంలోని ప్రజా వైద్యశాల నందు ఏ పాజిటివ్ బ్లడ్ అవసరమైన గర్భిణీకి పట్టణ రెండో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ పిలుపుమేరకు రక్తదానం చేసిన ఆకుపాటి యువ సైన్యం సభ్యుడు బండి రమేష్. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని అన్నారు. ఎవరికైనా అత్యవసర వేళలో రక్తం అవసరం అయితే తనను సంప్రదిస్తే ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు.

## మండల తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు, బిఎల్వోలు సూపర్వైజర్లతో ప్రత్యేక సమావేశం





**ఒంగోలు, ఏప్రిల్ 5 (శ్రీచక్ర) :**

జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ ఓటర్లకు, పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి అవసరమైన అన్ని వసతులు కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆర్. గోపాలకృష్ణ అధికారులను ఆదేశించారు. శనివారం సంతనూతలపాడులోని ఎస్.ఎస్.ఎన్. కాలేజీలో ఈ నియోజకవర్గంలోని 4 మండలాల ఎంపీడీవోలు, తహసిల్దార్లు, బిఎల్వోలు, సూపర్వైజర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎన్నికల నేపథ్యంలో కల్పించాల్సిన సదుపాయాలు, ఎన్నికల విధులపై పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపు, టాయిలెట్లు, విద్యుత్తు, ఫర్నిచర్ ఏర్పాటు చేయటం, ముందు రోజు మహిళా సిబ్బందికి విడిగా వసతి సౌకర్యం కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యం, లోపాలు ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ, ఎన్నికల సంబంధిత ఇతర విధులలో వాలంటీర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ భాగస్వాములను చేయరాదని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగులకు, 85 ఏళ్లు పైబడిన వృద్ధులకు హోం ఓటింగ్ సదుపాయం కల్పించడానికి ముందుగానే వారి వివరాలు సేకరించాలని, ఎన్నికల సంఘం కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా వారికి అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు.

## రాష్ట్రవ్యాప్తంగా కూటమి అభ్యర్థులు విజయం సాధించడం ఖాయం

**పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, గడ్డం రామారావు**

పామూరు, **ఏప్రిల్ 5 (శ్రీచక్ర) :**

రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం, జనసేన ,బిజెపి కూటమి అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, మాజీ వార్డు సభ్యులు గడ్డం రామారావు అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక రాచూరి వారి వీధి నందు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాల లబ్దిని గడపగడపకు వెళ్లి ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ అనాలోచిత విధానాలతో, కక్ష రాజకీయాలతో రాష్ట్రం 20 ఏళ్ళు వెనకకు వెళ్ళిందని, ఈ పరిస్థితిని చక్కదిద్దాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. కనిగిరి నుంచి సమర్థవంతమైన నాయకుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పువ్వాడి వెంకటేశ్వర్లు బెంగళూరు, గద్దె శేషు, శివ, దేవరపు మాల్యాద్రి, గుత్తి మహి, శ్రీనివాసులు రెడ్డి, కోటిరెడ్డి, మద్దిశెట్టి రమాదేవి, స్వయంకృషి నాయబ్ రసూల్, సుభాని, కొండిశెట్టి రమణయ్య, గుత్తి మహేష్, జి దయాసాగర్ పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# దేశం అభివృద్ధి చెందాలంటే మోడీ మళ్లీ ప్రధాని కావాలి

- బిజెపి రాష్ట్ర నాయకురాలు శాంతా రెడ్డి
- కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి
- గూడూరు నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తమ రెడ్డి
- దేశంలో, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి గెలుపు తథ్యం
- ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ తనయుడు నవీన్ గుప్తా

**గూడూరు, ఏప్రిల్ 06 (శ్రీ చక్ర):**

భారతదేశంలో అన్ని రంగాల అభివృద్ధి చెందాలంటే మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీని గెలిపించుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకురాలు శాంతా రెడ్డి పేర్కొన్నారు. శనివారం గూడూరు పట్టణం సొసైటీలోని ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు కార్యాలయంలో బిజెపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించి పార్టీ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం అక్కడి నుండి భారీ బైక్ ర్యాలీని ముఖ్య అతిథిగా పాల్గొన్న శాంతా రెడ్డి పార్టీ జెండాను ఊపి ప్రారంభించారు. ఈ భారీ బైక్ ర్యాలీ గూడూరు పట్టణ పురవీధులలో చేపట్టి ఎంపీ కార్యాలయం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి నాయకులు శాంతా రెడ్డి మాట్లాడుతూ ప్రధాని పరిపాలనను ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు. భారతదేశంలో ఏ ప్రధాని చేయని సంక్షేమం,అభివృద్ధి పనులు ప్రధాని నరేంద్ర మోడీ రూపొందించారన్నారు. నియోజక వర్గ కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ గూడూరు ఎమ్మెల్యేగా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాశం సునీల్ కుమార్ ను, తిరుపతి పార్లమెంటు బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వరప్రసాదరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. తిరుపతి ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు తనయుడు నవీన్ గుప్తా మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోడీ చేపడుతున్న అభివృద్ధి ఫలాలు భవిష్యత్తు యువతకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. భారతదేశంలో అత్యధిక రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉందన్నారు. జరగబోవు ఎన్నికల్లోదేశంలో,రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. దేశం,రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి అధికారంలోకి రావాలన్నారు. ఈ ర్యాలీలో గూడూరు అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు,జిల్లా నాయకులు సంజీవ నాయుడు,వాకాడు మండల పార్టీ అధ్యక్షులు వల్లీ ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శులు గుంజి శ్రీనివాసరావు,వెంకటేశ్వర్లు,నియోజక వర్గ కో కన్వీనర్ నరేంద్ర,భార్గవ్, రాష్ట్ర యువమోర్చా నాయుకులు మనోజ్ కుమార్,పార్టీ నాయుకులు మన్నెం శ్రీనివాసులు, యువమోర్చా నాయుకులు అన్నం కిరణ్,వినీష్,దాసరి వెంకటేశ్వర్లు,మధిర సునీల్,కటికాల సురేష్,రావుల శ్రీనయ్య, నాయుకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## జగనన్నను ముఖ్యమంత్రిగా మురళీధర్ అన్నను ఎమ్మెల్యేగా చేసుకుందాం

- మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూమ్ మొహిద్దీన్

**గూడూరు, ఏప్రిల్ 06 (శ్రీచక్ర):**



గూడూరు: పట్టణం లోని సనత్ నగర్ వైసీపీ కార్యాలయం నందు జరిగిన మైనారిటీ సమావేశంలో పాల్గొన్న మైనారిటీ నాయకులు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి మాగ్దూం మాట్లాడుతూ టీడీపీ ను నమ్మే స్థితిలో ప్రజలు లేరని ముఖ్యంగా మైనారిటీలు టీడీపీ ను వ్యతిరేకిస్తున్నారని అన్నారు కేవలం అధికారం కోసం అధికారమే పరమావధిగా చంద్రబాబు మతోన్మాద శక్తులతో పొత్తు పెట్టుకొని మైనారిటీల ఓట్లు అడుగుతుంటే మైనారిటీల కు మేలు చేస్తాను అంటుంటే ప్రజలు నవ్వుతున్నారని అన్నారు, జిల్లా ప్రధాన కార్యదర్శి అజీజ్ ఖాన్, అల్తాఫ్ లు మాట్లాడుతూ నిరుపేద బడుగు బలహీన వర్గాలకు మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేసి సముచిత స్థానం కల్పించిన ఘనత జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు తెలుగుదేశం ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీలకు మేలు చేసింది ఏమీ లేదని పైగా ఇప్పుడు బీజేపీతో పొత్తు పెట్టుకొని తమ నిజస్వరూపాన్ని బయట పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మగ్దూమ్, అజీజ్ ఖాన్, బాబు, జలీల్,హాషిమ్, బిక్కు సాహెబ్, సుబహాన్, అల్తాఫ్, దస్తగిరి,మసీదు వీధి బాబు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు జామియా మసీదులో ఇఫ్తార్ దువ్వాలో పాల్గొన్న డాక్టర్ పాశం సునీల్ కుమార్



**గూడూరు, ఏప్రిల్ 06 (శ్రీచక్ర):**

గూడూరు ఒకటవ పట్టణంలోని జామియా మసీద్ ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు ఇఫ్తార్ దువాలో గూడూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా గత నెల రోజులుగా ఉపవాస దీక్షలలో పాల్గొంటున్న ముస్లిం సోదరులందరికీ ఆ అల్లాహ్ ఆయురారోగ్యాలు దయచేసి, రంజాన్ పండుగను ప్రతి ముస్లిం సోదరీ, సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆ అల్లాహ్ ఆశీస్సులు ప్రతి ఒక్కరికి మెండుగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. దువా అనంతరం ప్రతి ముస్లిం సోదరుని పలకరిస్తూ ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ యొక్క ఇఫ్తార్ దువా కు నన్ను ఆహ్వానించినందుకు జామియా మసీదు పెద్దలకు, యువతకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు రియాజ్ అహ్మద్, నాజరుద్దీన్, అబ్దుల్ రహీం, జహంగీర్, అల్లీ హుస్సేన్, అబ్దుల్ రూబ్, సద్దాం, ముర్తుజా, సిరాజ్, సయ్యద్, మొబీన్, ఖాజావలి, సలాం, గోల్డెన్ గౌస్, మత పెద్దలు మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## జగనన్నను ముఖ్యమంత్రిగా మురళీ అన్నను ఎమ్మెల్యేగా చేసుకుందాం

- మైనారిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూమ్ మొహిద్దీన్

**గూడూరు రూరల్, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :**



పట్టణంలోని సనత్ నగర్ వైసీపీ కార్యాలయం నందు జరిగిన మైనారిటీ సమావేశంలో పాల్గొన్న మైనారిటీ నాయకులు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి మాగ్దూం మాట్లాడుతూ టీడీపీ ను నమ్మే స్థితిలో ప్రజలు లేరని ముఖ్యంగా మైనారిటీలు టీడీపీ ను వ్యతిరేకిస్తున్నారని అన్నారు కేవలం అధికారం కోసం అధికారమే పరమావధిగా చంద్రబాబు మతోన్మాద శక్తులతో పొత్తు పెట్టుకొని మైనారిటీల ఓట్లు అడుగుతుంటే మైనారిటీల కు మేలు చేస్తాను అంటుంటే ప్రజలు నవ్వుతున్నారని అన్నారు, జిల్లా ప్రధాన కార్యదర్శి అజీజ్ ఖాన్, అల్తాఫ్ లు మాట్లాడుతూ నిరుపేద బడుగు బలహీన వర్గాలకు మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేసి సముచిత స్థానం కల్పించిన ఘనత జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు తెలుగుదేశం ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీలకు మేలు చేసింది ఏమీ లేదని పైగా ఇప్పుడు బీజేపీతో పొత్తు పెట్టుకొని తమ నిజస్వరూపాన్ని బయట పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మగ్దూమ్, అజీజ్ ఖాన్, బాబు, జలీల్,హాషిమ్, బిక్కు సాహెబ్, సుబహాన్, అల్తాఫ్, దస్తగిరి,మసీదు వీధి బాబు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ సచివాలయం కన్వీనర్ ల తో సమావేశం మేరిగా మురళీధర్

**గూడూరు, ఏప్రిల్ 06 (శ్రీచక్ర):**

గూడూరు నియోజకవర్గం వైసీపీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీ చేవూరు విజయమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గూడూరు పట్టణ సచివాలయ కన్వీనర్ల విస్తృత స్థాయి సమావేశం జరిగింది.. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా గూడూరు స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు మరియు గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి శ్రీ మేరీగి మురళీధర్ పాల్గొన్నారు ఈ విస్తృత సమావేశంలో గూడురు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి అయిన మేరిగ మురళీధర్ విజయం కోసం సచివాలయ కన్వీనర్లు అందరూ బాధ్యతగా ఐక్యమత్యంతో బూతు కమిటీలు మరియు గృహ సారుదులు మరియు స్థానిక నాయకులు తోసమన్వయం చేసుకుంటూ. పార్టీ గెలుపు కోసం దిశ నిర్దేశం చేయటం మరియు బూత్ కమిటల నిర్యాహణ.గురించి చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ సచివాలయ జే సి ఎస్ కోఆర్డినేటర్ రాఘవరెడ్డి పట్టణ సచివాలయ కన్వీనర్ కాంద్ర నారాయణరెడ్డి మగ్గదూంభాయ్ దాసరి వెంకటేశ్వర్లు ,అజీజ్ ఖాన్, జలీల్ బాయ్, బాబు, విజయ్ కిషోర్ రెడ్డి, కనుమూరు సుప్రియ రెడ్డి, అన్నం మురళి, మల్లికార్జున, అల్తాఫ్ ,వెంకటేశ్వర్లు, కిషోర్ రెడ్డి, బాలినేని రమేష్ ,షంషేర్, చింతం రెడ్డి సురేష్ రెడ్డి ,కాలేశా తదితరులు పాల్గొన్నారు.



## కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా చిల్లకూరులోని అరుంధతి వాడలో పూరిళ్ళు దగ్ధం





**గూడూరు రూరల్, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :**

ఇంట్లో ఉన్న సామానుతో పాటు వస్తువులన్నీ కాలి బూడిదవడంతో కట్టుబట్టలతో బయటపడ్డ కొండేటి సీనయ్య కుటుంబం మంటలు చెల్లరేగడంతో పూర్తిగా ఖాళీ బూడిదైన బీరువాలో దాచుకున్న తొమ్మిది సవర్ల బంగారు, వడ్లు అమ్మగా వచ్చిన 28 లక్షల డబ్బులు చుట్టుప్రక్కల ఇళ్లకు వ్యాపించకుండా మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆపే క్రమంలో సీనయ్య, అతని అల్లుడు విజయ్ కుమార్‌కు గాయాలు108 వాహనంలో గూడూరు వైద్యశాలకు తరలింపు.

## వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జగనన్న సేవాసమితి అధ్యక్షులు ఊటుకూరు మహేందర్రెడ్డి ఆయన సతీమణి జడ్పిటిసి యామిని



**గూడూరు రూరల్, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :**

గూడూరు నియోజకవర్గం లో రాజకీయ పరిస్థితులు పై మహేంద్ర రెడ్డి తో ఆరా తీసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో బిజీగా ఉన్నా కూడా నిమిషముకు పైగా మహేందర్ రెడ్డితో అప్యాయ పలకరింపు మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్ర చేపట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లురు లోని చింతారెడ్డిపాలెంలో బసచేశారు, ఈరోజు ఆయన తిరిగి బస్సుయాత్ర చేపట్టారు ఈ సందర్భంగా సీఎం విడిది చేసిన ప్రాంతానికి వెళ్లిన జగనన్న సేవా సమితి అధ్యక్షులు మరియు వైసీపీ నాయకులు ఊటుకూరు మహేందర్ రెడ్డి ఆయన సతీమణి జడ్పిటిసి యామిని ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వారిని ఆప్యాయంగా పలకరించారు గూడూరు నియోజకవర్గంలో రాజకీయాలపై కాసేపు ఆరా తీసినట్టు సమాచారం వైసీపీ క్యాడర్ చెక్కుచెదరలేదని రాబోయే ఎన్నికల్లో వైసీపీ విజయం సాధిస్తుందని మహేంద్ర రెడ్డి ముఖ్యమంత్రికి వివరించినట్టు సమాచారం, జిల్లాలోని ముఖ్య నేతలతో ఎమ్మెల్యేలతో బిజీగా ఉండి కూడా మహేందర్ రెడ్డితో ముఖ్యమంత్రి ఆప్యాయంగా పలకరించినట్లు సమాచారం.

## నెలవలా విజయశ్రీ గెలుపు కోసం ప్రచారం ముమ్మరం



**సూళ్లూరుపేట ప్రతినిధి, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :**

సూళ్లూరుపేట పట్టణం లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నెలవల విజయశ్రీ ప్రచార సందడి ఊపందుకుంది. ప్రచార రథంలో అభ్యర్థి విజయశ్రీ పట్టణ వాసులకు దండాలు పెట్టుకుంటూ పోతుంటే మాజీ మంత్రి పరసా రత్నం ప్రసంగాలతో ఆకట్టుకున్నారు,మరో ప్రక్క టీడిపి తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి ఒకప్రక్క ,మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం మరో ప్రక్క ప్రతి షాపుకు వెళ్లి కరపత్రాలు అందించి టీడిపి అభ్యర్థి విజయశ్రీని గెలిపించాలని ప్రచారం సాగించారు,పట్టణ టిడిపి అధ్యక్షుడు ఆకుతోట రమేష్ అద్వర్యం లో సాగిన ఈ ప్రచార కార్యక్రమం లో జనసేన నేత ఉయ్యాల ప్రవీణ్, తెలుగుదేశం పార్టీ నేతలు తిరుమూరు సుధాకర్ రెడ్డి,బొమ్మన్ శ్రీధర్,మాధవ్ నాయుడు ,చిట్టేటి పెరుమాళ్, బుద్ధి విజయలక్ష్మి,ఏ జి కిషోర్,ముని ,పొన్న కాటయ్య,వాకిచర్ల రమేష్,మంజుల తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో న్యాయం జరగలేదని టిడిపిలోకి



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :

తమకు వైసీపీలో న్యాయం జరగలేదనే టిడిపిలో చేరినట్లు 3వవార్డు మున్సిపల్ కౌన్సిలర్ జంబాపురం వెంకటలక్షుమ్మ, నాయకులు రామాంజనేయులు రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ప్రొద్దుటూరు తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి సమక్షంలో వారితోపాటు 100కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చదిపిరాళ్ల నారాయణరెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గత 5 సంవత్సరాలుగా తమ వార్డులో అభివృద్ధి లేదన్నారు. ప్రజా సేవ చేయాలనే పార్టీ మారామని స్పష్టం చేశారు. పార్టీ లో చేరిన వారందరికీ టిడిపి అండగా వుంటుందని ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. వార్డులో పార్టీలో చేరిన కార్యకర్తలు శివశంకరరెడ్డి కుళాయిరెడ్డి విజయలక్ష్మి దద్దనాల శివశంకరరెడ్డి ఉప్పలూరు విజయలక్ష్మి రమణమ్మ జెహారాబీ మహబూబ్ బాషా ఫక్రుద్దీన్ 100 కుటుంభాల కార్యకర్తలు వున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నంద్యాల కొండారెడ్డి, కొత్తపల్లె పంచాయితీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్, మాజీ టిడిపి పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి సానా విజయభాస్కర్ రెడ్డి, నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, కామిశెట్టి బాబు, బాదుబోయిన సుబ్బారావు, జనసేన నాయకులు సుంకర మురళి, జిలాని బాషా తదితరులు పాల్గొన్నారు.

## మీరు వేసే ఓటు పేదరికంకి ఉపయోగపడేలా ఉండాలి

● వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి




ప్రొద్దుటూరు, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :

మీరు వేసే అమూల్యమైన ఓటు పేదరికానికి ఉపయోగపడేలా ఉండాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రజలను కోరారు. శనివారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి రమాదేవి, యువనేత రాచముల్లు రాఘవేంద్ర రెడ్డి ఎన్నికల ప్రచారం నిమిత్తం గోపవరం పంచాయతీ లోని హౌసింగ్ బోర్డు లోని ఆచార్ల కాలనీకి విచ్చేయగా వారికి భగత్ సింగ్ కాలనీ మరియు హౌసింగ్ బోర్డ్ కాలనీ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు రాచమల్లు అభిమానులు స్వాగతం పలికారు. వీరి రాకతో ఆచార్ల కాలనీ జన సంద్రమైంది. ప్రతి ఇంట్లో వైసీపీ ప్రభుత్వంలో మంచి జరిగితేనే ఆదినించమని కోరారు. రానున్న ఎన్నికలలో ప్రజలు వారి అమూల్యమైన ఓటును ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా అవినాష్ రెడ్డికి వేసి కోరారు. ఈ కార్యక్రమంలో 3 వ వార్డు ఇంచార్జి శివ రెడ్డి, వార్డు మెంబర్స్ రఘునాథ రెడ్డి, గౌస్, సంజయ్, శివారెడ్డి, రమణాచారి, బాషా, విశ్వరూప ఆచారి, వెంకటరమణ ఆచారి, సాయినాథ్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కన్వీనర్ నరసింహా ఆచారి, వైయస్ఆర్సీపీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో ద్వాదశి పూజలు

మంత్రాలయం, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో ద్వాదశి పూజలు ఘనంగా జరిగాయి. శనివారం ద్వాదశి సందర్భంగా పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి విశేష పంచామృతాభిషేకం, ఫల పుష్పాభిశేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంస్థాన పూజల్లో భాగంగా శ్రీ మూల రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి దూప దీప నైవేద్యాలు సమర్పించి హారతి ఇచ్చారు. శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని స్వర్ణ కవచాలు, పుష్పాలతో అలంకరించారు. అంతకు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ముందు గ్రామ దేవత శ్రీ మంచాలమ్మకు ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకునేందుకు బారులు తీరారు. సాయంత్రం ఉత్సవ మూర్తి శ్రీ ప్రహ్లాద రాయలను స్వర్ణ పల్లకి, కొయ్య, వెండి, స్వర్ణ, నవరత్న రథోత్సవాలపై ఉంచి మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ ఘనంగా ఊరేగించారు. ఉత్సవ మూర్తికి ఉయ్యాల సేవ చేసి హారతి ఇచ్చారు.

# సోములవారిపల్లి పంచాయతీలో టిడిపి వస్తుందా కొత్తపల్లి పంచాయతీలో వైసిపి వస్తుందా చూద్దాం

● ఎంపీపీ శేఖర్ యాదవ్

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :

సోములవారిపల్లి పంచాయతీలో టిడిపి వస్తుందో కొత్తపల్లి పంచాయతీలో వైసిపి ప్రభుత్వం వస్తుందో చూద్దామని మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ ప్రశ్నించారు. శనివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం ఈశ్వర్ రెడ్డి నగర్ లో 200 మంది వైసీపీ నుండి టిడిపిలో చేరుతున్నట్లు టిడిపి సామాజిక మాధ్యమాలలో వైరల్ చేసిన టిడిపి సాయంత్రానికి 50 కుటుంబాలు వైసీపీ నుండి టిడిపిలో చేరుతున్నారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో టిడిపికి పనిచేసిన బాలయ్య అనే వ్యక్తికి టిడిపి కండువా కప్పడం విడ్డూరంగా ఉందన్నారు. చివరకు శివచంద్రారెడ్డి పార్టీ చేరికలలోను ఆత్మీయ సమావేశాలలోను పెయిడ్ ఆర్టిస్టులను చేస్తున్నారని విమర్శించారు. సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన వరదరాజు రెడ్డిని ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. మండల అధ్యక్షులుగా గౌరవంఇచ్చిన వైసిపి విజయం కోసం ఎక్కడైనా పని చేయాల్సిన బాధ్యత తనపై ఉందని గుర్తు చేశారు. గత 37 ఏళ్లుగా సోములూరు పల్లె పంచాయతీ పరిధిలోనే జీవనం కొనసాగిస్తున్నానని కొత్తపల్లి సర్పంచ్ శివ చంద్రారెడ్డి తెలుసుకోవాలని సూచించారు. వై యస్ రాజశేఖర్ రెడ్డి మీద ఉన్న అభిమానం ప్రేమతో కాంగ్రెస్ పార్టీలోకి చేరానన్నారు. అనంతరం వైయస్ తనయుడు జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంట నడిచానన్నారు. కష్టపడి జీవనం కొనసాగిస్తున్న ఒక బీసీ కులానికి చెందిన తలను అవహేళనగా మాట్లాడడం బాధ కలిగిస్తుందన్నారు. తాను కష్టపడి సంపాదించిన సొమ్ము మూడు కోట్లదాకా ఉంటుందని అది ఎవరుఇచ్చినా తీసుకొని ఎక్కడ కావాలంటే అక్కడ సంతకాలు చేస్తానని తెలిపారు. 2013లో వరద అధికారంలో ఉండగా కొత్తపల్లి సర్పంచ్ గా పోటీ చేసిన శివచంద్రా రెడ్డి ఓడిపోగా సోమలవారిపల్లె సర్పంచ్ గా తాను అత్యధిక మెజారిటీతో గెలిచానని గుర్తు చేశారు. కొత్తపల్లి సర్పంచ్ గా శివచంద్ర రెడ్డి రెండేళ్లుతిరగకముందే వందల కోట్లు ఖర్చు పెట్టేందుకు ఎమ్మెల్యే టికెట్ ఆశించిన సంగతి గుర్తు లేదా అని ప్రశ్నించారు. ఈ 100 కోట్లు ఎలా సంపాదించావు అంతా అవినీతి సొమ్మేనా అని ప్రశ్నించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాచమల్లు నేతృత్వంలో కొత్తపల్లి సర్పంచ్ గా గెలిచిన నీవు గ్రామపంచాయతీ ప్రజల మనోభావాలు తాకట్టు పెట్టి టిడిపిలో చేరే వ్యక్తిత్వమున్న ఆయన తన వ్యక్తిత్వం పై మాట్లాడే అర్హత లేదన్నారు. సోములవారిపల్లె పంచాయతీలో టిడిపికి 2000 మెజారిటీ ఇప్పిస్తానన్న శివచంద్రారెడ్డి మాటలకు ఆయన ఘాటుగా స్పందించారు. మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎక్కడ ఎంత మెజారిటీ వస్తుందో తెలిసిపోతుందని తొందర పడవద్దు అని సూచించారు. కొత్తపల్లి పంచాయతీలో తాగునీరు అందించలేని నీవు అభివృద్ధిపై మాట్లాడడం తగదు అన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ జీవీ రమణయ్య, సెల్ సుబ్బయ్య పాల్గొన్నారు.



# ప్రజలకు అండగా ఉండేది వైయస్సార్ జెండా

ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి


ప్రొద్దుటూరు, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :

ప్రజలకు అండగా ఉండేది వైయస్సార్ జెండా అని ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులని ఏ పార్టీ అయితే ప్రజలకు మేలు చేస్తుందని, పేదరిక నిర్మూలనకు కృషిచేసి ఆర్థిక భరోసా కల్పిస్తుందని గుర్తించి అలాంటి పార్టీకే ఓటు వేస్తారని ఆయన అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వాల పాలనలో ప్రస్తుత జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు చేసిన మేలును గుర్తిస్తారని అన్నారు. పేదరిక నిర్మూలనకై సీఎం జగన్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తూచా తప్పక అమలు చేస్తూ పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా మద్దతు కూడగట్టుకుందన్నారు. డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు 160 కోట్ల అసలు 40 కోట్ల వడ్డీ రూపాయలను మాఫీ చేస్తూ నగదు జమ చేసి మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా కృషి చేసిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అక్క చెల్లెమ్మల మద్దతు కూడగట్టిందన్నారు రాష్ట్రంలో విద్యా విధానంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి నాడు నేడు పథకం ద్వారా 56 కోట్లతో పాఠశాలల రూపురేఖలే మార్చి విద్యార్థుల తల్లిదండ్రుల మద్దతు వైసిపి సంపాదించగలిగిందన్నారు. రాష్ట్రంలో అక్షరాస్యతను పెంపొందించే దిశగా ప్రతి ఒక్కరూ పాఠశాలకు వెళ్లాలని పేద కుటుంబాలు సైతం ఉన్నత విద్యను అభ్యసించాలన్న లక్ష్యంతో బడికి పంపేందుకు విద్యార్థుల తల్లి ఖాతాలో అమ్మ ఒడి పేరుతో 15 వేలు నగదును జమచేసి విద్యార్థుల తల్లుల మద్దతు వైసిపినే దక్కించుకుందదన్నారు. వాస్తవంగా ప్రొద్దుటూరు నియోజకవర్గానికి జగన్ పాలనలోనే అభివృద్ధి దగ్గర అయిందని అన్నారు టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజు రెడ్డి పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని గత నాలుగున సంవత్సరాలుగా ప్రజల జీవితాలతో సంబంధం లేకుండా ఉంటూ ఆరు నెలల క్రితం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓటు వేయమని ప్రజలను అభ్యర్థించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఐదేళ్ల పాలనలో ఐదు కోట్లతో గాంధీ పార్క్, 150 కోట్లతో అమృత పథకం ద్వారా ప్రతిరోజు త్రాగునీరు అందించడం, 53 కోట్లతో నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణం, 52 కోట్లతో పెన్నా నదిపై హై లెవెల్ వంతెన, 65 కోట్లతో వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ మౌలిక వసతులు, 160 కోట్లతో త్రాగునీటి పైపులైను మార్చుట, 163 కోట్లతో ఐదు ప్రధాన కాలువల ఆధునీకరణ, అంతేకాకుండా ప్రతి గ్రామీణ ప్రాంతాలలో కాలువలు రోడ్లు అడిగిన ప్రతిచోట పూర్తి చేసి అభివృద్ధిలో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అందరి మద్దతు కూడగట్టిందన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం ప్రజలు వివేకవంతులని ప్రజలకు మంచి చేసిన వారికి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# వైసీపీ నుండి టిడిపిలోకి 39వ వార్డు నాయకుడు సిద్దయ్య

● టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :

తెలుగుదేశం పార్టీ మానిఫెస్టోనే తమ తొలి గెలుపని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. శనివారం మునిసిపాలిటీ పరిధిలోని 39వ వార్డు నాయకుడు సిద్దయ్య వారితో పాటు 150మంది అనుచరులు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి, నాయకులు నంద్యాల కొండారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చంద్రశేఖర్ కొండయ్య శివశంకర్ రాము కుండా శంకరయ్య పరమేష్ రాజు నాగరాజు ఓబులేష్ ఉట్టిసుబ్బయ్య శివ లక్ష్మయ్య కిట్టయ్య కర్ణ చౌడం రామకృష్ణ ఎల్లప్ప సుబ్బారాయుడు చెన్నా రంగనాయకులు రమణ బాలప్ప తిరుపాలు రాముడు కుల్లాయప్ప జమ్మయ్య రంగస్వామి పుల్లయ్య సంజీవరాయుడు పూజాల సుబ్బారాయుడు రాగవిరయ్యా సంజీవరాయుడు వెంకటరాముడు బాలయ్య తదితరులు వున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లె పంచాయితీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్, పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి సానా విజయభాస్కర్ రెడ్డి, నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు సుంకర మురళి, జిలాని బాషా తదితరులు పాల్గొన్నారు.

## మీ కష్టసుఖాల్లో మీకు తోడుగా ఉంటా



మంత్రాలయం, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :

మీ కష్ట సుఖాలలో తోడుగా ఉంటామని టీడీపీ నాయకులు మాధవరం రఘునాథ్ రెడ్డి అన్నారు. శనివారం మంత్రాలయం మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ రాక్షస పాలనను అంతం చేసి రైతులు ప్రభుత్వం అయినా టీడీపీని అధికారంలోకి తీసుకొద్దాం అన్నారు. ఇంటింటికి తెలుగుదేశం ప్రచారంలో ప్రతి ప్రతి ఇంటికి వెళుతు చంద్రబాబు ప్రవేశ పెట్టె పథకాలను అందరికీ చెబుతూ అందరిలో తాను ఒక్కడై ఎంతో ఆప్యాతంగా పలకరిస్తూ కష్టమొచ్చిన ప్రతి ఒక్కరికి పెద్దవాడై మీకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటానంటూ, మంత్రాలయంలో అరాచకాలు సృష్టిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించి అందరిని అందరిస్తున్న ఉమ్మడి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి ని గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో చాపల నగేష్, మేకల మల్లేష్, పూజారి మల్లేష్, బోయగోపాల్, నాగేంద్ర కురువ మల్లేష్, చిన్న నాగన్న భీముడు,కురువ వీరేష్, పూజారి హనుమంతు, హుసేని ఆలం, కౌలిట్లు, టెంపర్, నబి,ఇమ్రాన్ మరియు బీజేపీ జనసేన టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి పై అధికారులకు అవగాహన సదస్సు





**మంత్రాలయం, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :**

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దేశాల మేరకు మంత్రాలయం నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి మురళి శనివారం సెక్టోరల్ అధికారులకు, సెక్టోరల్ పోలీస్ అధికారులకు తహసీల్దార్ శ్రీధర్ మూర్తి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ, సెక్టోరల్ అధికారులకు పోలింగ్ కేంద్రముల యందు మౌలిక సదుపాయాల ఏర్పాటు , మరియు హొూమ్ వోటింగ్ అనగా ఓటు వేయుటకు పోలింగ్ కేంద్రంనకు రాలేని వారు (వికలాంగులు) 85సం. పైబడినవారి జాబితా తయారీ గురించి సూచనలు చేయడముజరిగింది. వారి వారి విధులను ఇంకా జాగ్రత్తగా నిర్వహించడంపై పలు సూచనలు తెలియజేశారు. తదనంతరం నియోజకవర్గ స్థాయి ఎన్నికల ప్రవర్తనా నియమావళి నోడల్ అధికారులు ఎంసీసీ, ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, వీ ఎస్టీ, వీవీటీ టీమ్ అధికారుల సమావేశంలో నియోజకవర్గ పరిధిలో ఎలాంటి ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు జరగాకుండా చూడాలని, ఫిర్యాదులపై తక్షణమే స్పందించి తీసుకొన్న చర్యల నివేదికను సమర్పించాలని ఆదేశించడం జరిగినది. సి-విజిల్ ఫిర్యాదులను వచ్చిన 80 నిమిషాల లోగా తగిన విచారణ జరిపి క్లోజ్ చేయాలని ఆదేశించారు. ఈ విషయం నందు అధికారులు అందరూ యాప్ నిర్వహణపై తగిన అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఎక్కడైనా చెకింగ్ చేసిన సమయములో పరిమితికి మించిన నగదుకాని ,అభ్యంతర వస్తువులు కానీ సీజ్ చేయవలసిన సందర్భంలో తీసుకోవలసిన చర్యలపై సీజర్ మేనేజ్మెంట్ పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం సీఐ ఎరిషావలి, ,కౌతాళం తహశీల్దార్, కోసిగి సీఐ తదితర అధికారులు పాల్గొన్నారు.

## మంత్రాలయం పీఠంపై టీడీపీ జెండా ఎగుర వేద్దాం

- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి





**పెద్దకడబూరు, ఏప్రిల్ 06 (శ్రీచక్ర) :**

మంత్రాలయం పీఠంపై టీడీపీ జెండా ఎగుర వేయడానికి అందరూ కలిసి కట్టుగా పని చేద్దామని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ మహిళా అధ్యక్షురాలు అరుణమ్మ, టీడీపీ మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు నరవ శశిరేఖ, జిల్లా నాయకులు సుభాష్ పిలుపునిచ్చారు. శనివారం పెద్దకడబూరు మండలంలోని చిన్నతుంళం గ్రామంలో జయహెూ బీసీ గర్జన సభ టీడీపీ మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గంగా ఏర్పాటు అయిన నాటి నుండి మొదటిసారి ఎమ్మెల్యే టికెట్ బీసీలకు కేటాయించడంపై టీడీపీ అధినేత చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 2.06 లక్షల మంది ఓటర్లు ఉండగా, ఇందులో అత్యధికులు బీసీలు ఉన్నారని, దీనిని బట్టి చూస్తే టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి విజయం నల్లేరుపై నడకలాంటిదేనని స్పష్టం చేశారు. మంత్రాలయం ఎమ్మెల్యే టికెట్ బీసీలకు కేటాయించడంతో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి వణుకు మొదలైందని తెలిపారు. బయటకు మాత్రం టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి తనకు సరియైన పోటీ కాదని చెపుతున్నా, మనస్సులో మాత్రం ఓటమి భయం పట్టుకొందని ఎద్దేవా చేశారు. మంత్రాలయం నియోజకవర్గలోని బీసీలకు టీడీపీ అధినేత చంద్రబాబు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీసీలకు పిలుపునిచ్చారు. బాలనాగిరెడ్డి అహంకారానికి బీసీలకు మధ్య జరిగే ఎన్నికల యుద్ధంలో ప్రతి బీసీ ఒక సైనికుడై బాలనాగిరెడ్డి ఓటమిని శాసించాలని పిలుపునిచ్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ఆరు గ్యారెంటీలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లికార్జున, వీరేష్ గౌడ్, తలారి అంజీ, నరశింహులు, శివ, చంద్ర, బీజేపీ నేత పురుషోత్తం గౌడ్, జనసేన పార్టీ మండల నేత గణేష్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నాయకుల కంటే వంద రేట్లు బాగా పనిచేస్తా

- టిడిపిలో చేరిన తిలక్ నగర్ వాసులు
- కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్



**కర్నూలు, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :**

ఇప్పుడు ఉన్న నాయకుల కంటే వంద రేట్లు తాను బాగా పనిచేస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. శనివారం కర్నూలు నగరంలోని 42వ వార్డు పరిధిలోని తిలక్ నగర్లో మహేష్, విజయ్, శ్రీనివాసులు, తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ అభ్యర్థి నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ.. కర్నూలులోని అన్ని వార్డుల్లో టీడీపీ పూర్తిస్థాయిలో బలోపేతం అవుతుందన్నారు. ఈ ప్రభుత్వంలో ఒక్క రూపాయి చేసి.. 99 రూపాయలు పబ్లిసిటీ చేసుకుంటారని చెప్పారు. సరైన ప్రభుత్వం, సరైన నాయకుడు ఉంటే ఇబ్బందులు లేకుండా పరిపాలన సాగిస్తారని అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం ఇప్పుడు ఉన్న కష్టాల నుంచి గట్టేక్కుతుందని తెలిపారు. కర్నూలుకు తనను ఎమ్మెల్యే చేస్తే.. ప్రజల కష్టాలన్నీ తీర్చేందుకు బాధ్యతగా పనిచేస్తానన్నారు. ప్రస్తుతం ప్రజలు అందరూ ఎదుర్కొంటున్న నీళ్ల సమస్యను తన ఐదేళ్ల పాలనలో శాశ్వతంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే బ్రహ్మాండమైన సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ప్రజలందరూ ప్రస్తుతం ఏం జరుగుతుందో గమనించాలని తెలుగుదేశం వస్తేనే ప్రజలకు బానిస బతుకుల నుంచి విముక్తి కలుగుతుందన్నారు. మే 13వ తేదీన ప్రజలందరూ తరలివచ్చి ఎంపీ, ఎమ్మెల్యే రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వలీ, తిమ్మారెడ్డి, హరి, మధు యాదవ్, ఫయాజ్, శ్రీను, తెలుగు నరసింహ, జనసేన ఇంఛార్జ్ అర్షద్, రాయలసీమ ఎన్నికల కన్వీనర్ పవన్, బీజేపీ నాయకులు సూర్యప్రకాష్, బూత్ ఇంఛార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

## పాణ్యం నియోజకవర్గంలో టీడీపీకి పెరుగుతున్న ప్రజాదరణ





**ఓర్వకలు, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :**

"ఓర్వకల్లు మండలం మీదివేముల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మరియు "బాబు సూపర్ సిక్స్ "డోర్ టు డోర్ "శంఖారావం" కార్యక్రమంలో భాగంగా టీడీపీ, జనసేన,బీజేపీ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి పథకాల గురించి ప్రజలకు వివరిస్తు,వచ్చే ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ ,మండల నాయకులు కార్యకర్తలు మీదివేముల గ్రామ నాయకులు కార్యకర్తలు మరియు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బక్క జడ్సన్ గృహనిర్బంధం

**హైదరాబాద్, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :**

కాంగ్రెస్ పార్టీ బహిష్కృత నేత బక్క జడ్సన్ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. హైదరాబాద్కు వస్తున్న రాహుల్ గాంధీని కలవడానికి వెళ్తున్న బక్క జడ్సన్ను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బక్క జడ్సన్ మాట్లాడుతూ.. తాను పార్టీ నుంచి కేవలం సస్పెండ్ మాత్రమే అయ్యాను. తాను ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకుడినేనని అన్నారు. తనను అడ్డుకోవడం తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో తనను అరెస్టు చేయడం ఏంటో అర్థం కావడం లేదు. టీడీపీ నుంచి వచ్చిన వ్యక్తి సీఎం అయి ఇంకా మమ్మల్ని శత్రువులను చూసినట్టు చూస్తున్నాడని జడ్సన్ మండిపడ్డారు. రైతుబంధు డబ్బులు రూ. 7 వేల కోట్లు ఎవరి అకౌంట్లోకి డైవర్ట్ అయ్యాయో రాహుల్ గాంధీని కలిసి అడుగుతానని తెలిపారు. తనను ఎందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేశారో కూడా అడుగుతానని బక్క జడ్సన్ పేర్కొన్నారు.

## రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది

- కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్



**కర్నూలు, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :**

ముస్లింలందరూ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. శనివారం నగరంలోని పెద్ద మార్కెట్ వద్ద ఉన్న జామియా మసీదులో నిర్వహించిన ఇఫ్తార్ విందులో టీజీ భరత్ పాల్గొన్నారు. ముస్లిం పెద్దలకు పండ్లు తినిపించి రోజా ఉపవాస దీక్షను ఆయన విరమింప చేశారు. అనంతరం వారితో కలిసి టీజీ భరత్ ప్రార్థనలో పాల్గొన్నారు. రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని భరత్ చెప్పారు. కర్నూలు ప్రజలపై అలా దీవెనలు ఉండాలని తాను కోరుకుంటున్నట్లు టిజి భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జహంగీర్ భాష, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మన్సూర్ అలీఖాన్, మైనార్టీ కమిటీ నగర అధ్యక్షుడు హమీద్, జనసేన అసెంబ్లీ ఇంచార్జి ఆర్షద్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కూటమి విజయం... రాష్ట్రానికి అభయం





- మహిళలు బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించడమే తెదేపా లక్ష్యం
- సూపర్ సిక్స్ పథకాలు అన్ని వర్గాల వారికి ఆర్థిక అండ

**ఉదయగిరి /సీతారాంపురం, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీ జనసేన బీజేపి కూటమి విజయం రాష్ట్రానికి అవసరమని ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు.సీతారాంపురం మండలం లోని సీతారాంపురం పంచాయతీ పరిధిలో సంఘసానిపల్లె గ్రామంలో స్థానిక టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో శనివారం నాడు ఉదయం ఇంటింటికీ తిరిగి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాల ఎన్నికల హామీ కరపత్రాలను పంచుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి కాకర్ల సురేష్ ను వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రచార రథం పై నుండి కాకర్ల సురేష్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన అందించాలన్న ఉమ్మడి కూటమి అధికారంతోనే సాధ్యమన్నారు. ఉదయగిరి కోటను పర్యాటక కేంద్రంగా చేసుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందన్నారు. నేరాల నియంత్రణకు ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు చేస్తామన్నారు. నిరుద్యోగ యువత కోసం ఉపాధి అవకాశాలు వచ్చేలా చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రానున్న ఎన్నికలో ప్రజలు ఓటు అనే ఆయుధంతో వైసీపీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అలాగే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి సంక్షేమ పథకాలు అందిస్తున్నానని గొప్పలు చెప్పుకుంటున్నాడు అంతేగాని ఆయన ఇచ్చేది పది రూపాయలు అయితే తిరిగి ప్రజల నుంచి ముక్కు పిండి వివిధ రూపాల్లో ముఖ్యంగా కరెంటు చార్జీలు పెంచడం, ఇంటి పన్ను చార్జీలు పెంచడం, చెత్త పన్ను వెయ్యడం, పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం, విద్యుత్ ట్రూ అప్ చార్జీలు అదనంగా వేయడం, నిత్యవసర ధరలు అమాంతం పెంచేయడం, బస్సు చార్జీలు పెంచడం, మద్యం ధరలు పెంచడం, గ్యాస్ ధరలు పెంచడం ఇలా అన్ని రకాలుగా ధరలు పెంచి తిరిగి ప్రజల నుంచి అంతకు పదిరెట్లు సంవత్సరం పొడవునా వసూలు చేస్తున్నారని గుర్తు చేశారు. అందువలన ప్రతి ఒక్క మహిళ పేద బడుగు బలహీన వర్గాలు జగన్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని కేవలం అరకొరగా బటన్ నొక్కి అందించారని అలాగే కొంతమందికి అర్హత కలిగిన వివిధ కారణాలు చూపి ఆ యొక్క పథకాలు రాష్ట్రంలో అనేక మంది కుటుంబాలకు అందకుండా పోయాయని తెలిపారు. అందరూ కలిసి భవిష్యత్తులో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపిస్తే బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ సూపర్ సెక్స్ పథకాలు ప్రతి కుటుంబానికి అందే విధంగా చేయడమే తన లక్ష్యమని అలాగే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ఆశయమని అందుకోసం ప్రజలందరూ ఏకమై తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు తెలుగు యువత అధ్యక్షులు చింతల శ్రీనివాసులు మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కలివేల జ్యోతి సీతారాంపురం సర్పంచ్ భాగ్యమ్మ జనసేన కోఆర్డినేటర్ భోగినేనికాశి రావు జనసేన అధ్యక్షులు శ్రీనివాసులు జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలూరు రవీంద్ర మాజీ మండల ఉపాధ్యక్షులు ఎస్ రాజశేఖర్ దేవమ్మ చెరువు మాజీ సర్పంచ్ భూమయ్య మాజీ మండల ఉపాధ్యక్షులు ఎస్ రాజశేఖర్ రెడ్డి తమ్మిశెట్టి వెంకటసుబ్బమ్మ శెట్టిపల్లి మాజీ సర్పంచ్ నల్లి రామయ్య క్లస్టర్ ఇన్చార్జి వెంగళచెట్టి వెంకటేశ్వర్లు క్రిస్టియన్స్ అధ్యక్షులు ఓబులాపురం ప్రసన్న కుమార్ కే జ్యోతి జనార్ధన్ రెడ్డి సర్పంచ్ వెంకటరెడ్డి వెంకటసుబ్బయ్య చంద్రారెడ్డి ప్రసన్న అబ్రహం నేలటూరు జాషువా కలివేల బాలస్వామి పిడుగు రమేష్ జమ్మలమడుగు ఇజ్రాయిల్ తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కోట బిట్ 3 సచివాలయ సిబ్బంది

**కోట ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :**



అవ్వ తాతలకు, వితంతువు, ఒంటరి మహిళలు,వికలాంగులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది పింఛను అందిస్తున్న నేపథ్యంలో కోట మండలం శ్యామసుందరపురం కాలనీలో నివాసముంటున్న ఎంబేటి ముత్యాలయ్య వికలాంగుల పింఛనుదారుడు అయితే ఇటీవల తన ఎడమ కాలు ఆపరేషన్ నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న కోట బిట్ 3 సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ హైమావతి,డిజిటల్ అసిస్టెంట్ మధుసూదన్ రావు ఓ నిరుపేదకు ఎలాగైనా పింఛను అందించాలని నిర్ణయానికి వచ్చారు.వెంటనే డిజిటల్ అసిస్టెంట్ మధుసూదన్ రావు తన సొంత ఖర్చులతో ద్విచక్ర వాహనంపై నెల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎంబేటి ముత్యాలయ్య వద్దకు చేరుకుని పింఛను అందించారు.ఈ సందర్భంగా లబ్ధిదారుడు ఎంబేటీ ముత్యాలయ కన్నీరు పర్వతమై నేను నడవలేని స్థితిలో ఉన్నాను అయినా నా వద్దకు వచ్చి పింఛను అందించినవెల్ఫేర్ అసిస్టెంట్ హైమావతి,డిజిటల్ అసిస్టెంట్ మధుసూదన్ రావుకు రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు.

## బొజ్జ నరసయ్యను పరామర్శించిన కాకర్ల సురేష్



**ఉదయగిరి, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :**

ఉదయగిరి మండలం మండలంలోని గొల్లపాలెం గ్రామానికి చెందిన మాజీ మండల కన్వీనర్ బొజ్జ నరసింహులు తమ్ముడు బొజ్జ నరసయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఉదయగిరిలోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం స్థానిక నాయకులు ద్వారా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తెలియడంతో వెంటనే ఆయన మాజీ మండల కన్వీనర్ మాజీ హాస్పిటల్ చైర్మన్ బొజ్జ నరసింహులు తో కలిసి సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యశాలకు వెళ్లి బాధిత బొజ్జ నరసయ్యను పరామర్శించారు. అనంతరం ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. అలాగే డాక్టర్ సలహాలు సూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాప కన్ను దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం వైసిపి



**రాపూరు, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :**

రాపూరు మండలంలోని ఆదురుపల్లి పంచాయతీ పరిధిలోని ఇంటింటా ప్రచారంలో వెంకటగిరి నియోజవర్గం వైసిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి మరియు తిరుపతి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మద్దెల గురుమూర్తి వీరిద్దరని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఫ్యాన్ గుర్తులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి మరల 2024లో ఆంధ్ర రాష్ట్ర సీఎం గా జగన్ మోహన్ రెడ్డి ని సీఎం చేద్దాం అని ఇంటింటా ప్రచార కార్యక్రమంలో ఆదురుపల్లి గ్రామంలో రాపూరు వైఎస్ఆర్సిపి పార్టీ మండల అధ్యక్షులు పాప కన్ను దయాకర్ రెడ్డి మరియు రాపూరు మండల జెసిఎస్ ఇంచార్జ్ దందోలు నారాయణరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శివరామమ్మ ఎనిమిరెడ్డి రమణారెడ్డి కలపాటి మధుసూదన్ రెడ్డి శేషు బాబు నాయుడు రాంబాబు సుదర్శన చారి శ్రీహరి రెడ్డి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణమహోత్సవం



**రాపూరు, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :**

నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని పెంచలకోన పుణ్యక్షేత్రంలో స్వయంభుగా వెలసియున్న శ్రీ పెనుశిల లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో శనివారం సందర్భంగా స్వామివారికి మరియు అమ్మవార్లకు అభిషేకం కళ్యాణోత్సవం తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు వేద పండితుల మంత్రోచ్చారణలతో మంగళ వాయిద్య గిరిజనుల వాయిద్య నడుమ సహస్ర దీపాలంకరణ సేవ ఉంజల్ సేవ వైభవంగా నిర్వహించారు భక్తులకు ఎటువంటి లోటుపాటు లేకుండా క్యూ లైన్ లో ఏర్పాట్లు మంచి నీరు సరఫరా అన్నదానం మొదలగు కార్యక్రమాలు ఆలయ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించారు.

## ఎస్ ఎస్ ఆర్ నాయుడు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



**రాపూరు, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :**

నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని మద్దెల మడుగు సమీపం నుంచి రాపూరు పట్టణం వరకు బిజెపి పార్టీ వెంకటగిరి నియోజవర్గం ఇంచార్జ్ ఎస్ ఎస్ ఆర్ నాయుడు ఆధ్వర్యంలో ఈరోజు భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావం దినోత్సవం శుభ సందర్భంగా భారీ సంఖ్యలో యువతతో బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాపూరు మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షులు దూడల పెంచలయ్య వెంకటరత్నం నాయుడు జయసింహ ఆదిరెడ్డి ప్రదీప్ రెడ్డి శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టిగా పనిచేసి వేమిరెడ్డి, కాకర్ల లను గెలిపించుకోవాలి

- మండలం నుంచి అత్యధిక మెజారిటీ సాధించాలి
- మండల స్థాయి నాయకులకు దిశా నిర్దేశం చేసిన
- చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి




**ఉదయగిరి/కొండాపురం, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :**

కొండాపురం మండలంలోని తెలుగుదేశం పార్టీ మండల పార్టీ కార్యాలయం లో స్థానిక మండల స్థాయి నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా పార్టీ నుండి పరిశీలకులు గా విచ్చేసిన టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి మండల స్థాయి నేతల తో భేటీ అయ్యారు. కొండాపురం మండలం లోని స్థానిక పరిస్థితులు, ప్రచార వ్యూహాలు, భవిష్యత్తు కార్యాచరణ పై మండల, పంచాయతీ స్థాయి నాయకులతో చర్చించారు. అనంతరం కాపు సంఘం అధ్యక్షుడు రావిళ్ళ నరసింహా రావు, గొర్రెల సంఘం సర్పంచ్ చెరుకుపల్లి మాల్యాద్రి, గానుగ పెంట పంచాయితీ పరిధిలో 4, 6 వార్డు సభ్యులు టిడిపి లో చేరారు.వీరితో పాటు కొండాపురం మండల పరిధిలోని పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు టిడిపి సంక్షేమ పథకాలు, అభివృద్ధి కి ఆకర్షితులై తెలుగుదేశం పార్టీ లోకి చేరుతున్నారని తెలిపారు. కాకర్ల సురేష్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ల గెలుపే లక్ష్యంగా, వారి నాయకత్వాన్ని బలపరుస్తూ ఉదయగిరి నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో చేరికలు జోరుగా సాగుతున్నాయి అని అన్నారు. వైసీపీ నుండి వచ్చిన నాయకులకు, కార్యకర్తలకు టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి కండువాలు వేసి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాకర్ల సురేష్ లను అత్యధిక మెజారిటీ తో గెలిపించుకోవాలని చేజర్ల వెంకటేశ్వర రెడ్డి వారికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దామా మహేష్, యారవ కృష్ణయ్య, చెరుకూరి వెంకటాద్రి నాయుడు, బాలయ్య, చాగంటి కృష్ణ, హరిబాబు, కాకర్ల వెంకట్ తదితర మండల నాయకులు కార్యకర్తలు, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇసుక రీఛాలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు







- ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీఓపై ఆగ్రహించిన కలెక్టర్
- అర్ధ రాత్రిలో పరుగులు తీసిన రెవెన్యూ యంత్రాంగం

**సంగం, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :**

మండల కేంద్రమైన సంఘం పట్టణ పరిధిలోని. గ్రావిల్. ఇసుక మాఫియా ఆగడాలు మితిమీరి పోతున్నాయని. సంబంధిత మండల అధికారులు స్పందించటం లేదని తెలుగుదేశం పార్టీ నాయకులు మెట్టుపూరు వాసుదేవ ర రెడ్డి శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. స్పందించిన జిల్లా కలెక్టర్. ఆత్మకూరు నియోజకవర్గం ఆర్ డి ఓ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. అప్పటివరకు స్పందించిన రెవెన్యూ యంత్రాంగం ఒక్కసారిగా పరుగులు తీసినట్టుగా మారిందని చెప్పవచ్చును. సంఘం మండలంలోని సిద్దిపురం ఇసుక రీచ్ వద్ద ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయమున ఇసుక ఇప్పేందుకు నిషేధ ఆజ్ఞలు ఆర్డిఓ ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. ఎన్నికల నిబంధన ప్రకారము ఎప్పుడు కూడా ఇసుకను తరలించేందుకు అవకాశం ఉండేది కాదు. ఈ విషయంపై తెలుగుదేశం పార్టీ నాయకుడు కొందరు. ఎమ్మార్వో కి ఆర్డిఓ కి ఫిర్యాదు చేయడం జరిగింది.బుచ్చిరెడ్డిపాలెం జాతీయ రహదారి చెక్పోస్ట్ వద్ద బుచ్చిరెడ్డిపాలెం ఎలక్షన్ కు సంబంధించి చెక్ పోస్ట్ మీద ఏర్పాటు చేయడం జరిగింది. రెండు ట్రాక్టర్లు. వారి వద్ద ఉన్నటువంటి వివరాలు తీసుకోవడం జరిగింది. ఇసుక రీచ్ బిల్లులు నమోదు చేసి ఉండడాన్ని గమనించిన పోలీసులు ఉన్నతాధికారులకు సమాచారం తెలిపారు. అది దొంగ బిల్లులని తెలిసిన పోలీస్ యంత్రాంగం రెవిన్యూ అధికారులకు సబ్ అధికారులకు సమాచారం ఇచ్చారు. గత మూడు రోజుల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు మెట్టుకూరు వాసుదేవ రెడ్డి. బిట్టు పట్టాభిరామిరెడ్డి. మరి కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి జిల్లా కలెక్టర్కు ఈ విషయంపై ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ నాయకులు మాట్లాడుతూ అధికార పార్టీ మాఫియా నాయకులకు జిల్లా కలెక్టర్ కళ్లెం వేశారని సమాచారం తెలిపారు. సంఘంలో గ్రావెల్ సిద్దిపురంలో ఇసుక రీచ్ వద్ద ఇలాగే కొనసాగితే. పరిణామం తీవ్రంగా ఉంటుందని వారు హెచ్చరించారు.



## బాదం ఆధ్వర్యంలో భారీగా తరలిన నేతలు కార్యకర్తలు



**ఉదయగిరి/వరికుంటపాడు, ఏప్రిల్ 6 (శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండలంలోని గణేశ్వర పురం పంచాయతీకి చెందిన జిల్లా పశుగణాభివృద్ధి డైరెక్టర్ వైయస్సార్సీపి సీనియర్ నాయకులు బాదం వెంకటనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నాడు కావలిలో జరగనున్న మేమంతా సిద్ధం కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు నేతలు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేశ్వర పురం పంచాయతీ పరిధిలోని నారసింహాపురం రామదేవులపాడు గ్రామాలకు చెందిన బొమ్మ వెంకటయ్య స్థానిక గ్రామ సర్పంచ్ వడ్లపల్లి తిరుపతయ్య తదితర స్థానిక నేతలు కార్యకర్తలు కలిసి ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల శంఖారావం లో భాగంగా తలపెట్టిన మేమంతా సిద్ధం బహిరంగ సభకు ఉత్సాహంగా తరలి వెళ్లడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రభుత్వ పరిపాలన గ్రామస్థాయి పరిధిలోకి తీసుకొని వచ్చి సచివాలయాల ద్వారా ప్రజలకు అవసరమైనటువంటి సంక్షేమ కార్యక్రమాలు నేరుగా వాలంటీర్ల ద్వారా తమ ఇళ్లకే అందించే విధంగా చర్యలు తీసుకొని పేద బడుగు బలహీన వర్గాలు మైనారిటీల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. అలాగే నియోజకవర్గం లో మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా సచివాలయం గ్రాంట్ ద్వారా పల్లెల్లో సిమెంట్ రోడ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. యువ నాయకుడు మేకపాటి అభినవ్ రెడ్డి సారధ్యంలో నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా ఏ అవసరం వచ్చిన వెంటనే స్పందిస్తూ అండగా నిలుస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో నుండి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ను, ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని భవిష్యత్తులో గ్రామంలో మరింతగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మహిళా నాయకులు కార్యకర్తలు నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ములగలంపల్లిలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు



**జీలుగుమిల్లి, ఏప్రిల్ 06 (శ్రీచక్ర) :**

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడంతో పాటు ప్రజల్లో నమ్మకం, ఆత్మవిశ్వాసం నింపడానికి శనివారం కేంద్ర బలగాలు ములగలంపల్లి గ్రామంలో కవాతు నిర్వహించారు.సిబ్బంది పలు వీధుల్లో కవాతు నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో అసాంఘిక శక్తులు చొరబడే ప్రమాదం ఉన్నందునా .. వారికి ముందుగానే హెచ్చరికలు జారీ చేయడానికే కవాతు నిర్వహిస్తున్నట్లు సీఐ టీ.క్రాంతి కుమార్ తెలిపారు. ప్రజలకు రక్షణ కల్పించే బాధ్యత పోలీసులదేనని, ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ టి.క్రాంతి కుమార్, ఎస్సై వి.చంద్రశేఖర్ మరియు పోలీస్ సిబంది పాల్గొన్నారు.

## లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించండి



**జీలుగుమిల్లి, ఏప్రిల్ 06 (శ్రీచక్ర) :**

జీలుగుమిల్లి గ్రామములో నీ విద్యుత్ లో ఓల్టేజ్ సమస్యని పరిష్కరించాలని కోరుతూ స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ జేఈ హరిబాబుకు శనివారం మహిళలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవి కాలంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అలాగే కొన్ని నెలలుగా తమ వీధిలో లో వోల్టేజ్ సమస్య వల్ల ఫ్రిజ్లు, ఫ్యాన్లు, మిక్సీలు కరెంట్ పరికరాలు పాడై పోతున్నాయన్నారు. గతంలో 2 సార్లు విద్యుత్ సిబ్బందికి విన్నవించినా.. స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే ఈ సమస్యని త్వరితగతిన పరిష్కరించాలని వారు కోరారు.

## ధర్భగూడెం సచివాలయంలో వాలంటీర్లు ముకుమ్మడిగా రాజీనామాలు

**జీలుగుమిల్లి, ఏప్రిల్ 06 (శ్రీచక్ర) :**



పింఛన్ దారులకు నగదు పంపిణీలో వాలంటీర్లను వినియోగించొద్దని ఎన్నికల సంఘం ఆంక్షలు విధించడంతో మరియు తెలుగు దేశం పార్టీ నాయకులు అపోహ నిందలు వేయడం నీచమైన పనికి రాని నిందలు వేయడం వల్ల ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామ వార్డు వాలంటీర్లు మూకుమ్మడిగా శనివారం నాడు రాజీనామాలు చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్ చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా నియమించారు. దీంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు నేరుగా ఇంటికి వెళ్లి అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో వాలంటీర్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ కొన్ని ప్రాంతాల్లో విమర్శలు, ఆరోపణలు, ఫిర్యాదులు వెల్లువెతాయి. దీంతో ఈ ఎన్నికల్లో వాలంటీర్లను వినియోగించొద్దని పలువురు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదు మేరకు వచ్చే ఎన్నికల్లో వాలంటీర్లను వినియోగించొద్దని ఆదేశాలు జారీ చేసింది. తాజాగా ఏప్రిల్ 1 నుంచి మూడు రోజుల పాటు పింఛన్ పంపిణీ చేయాల్సి ఉండగా వాలంటీర్లపై కేంద్ర ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. ఎన్నికల కోడ్ ముగిసే వరకూ వారి సేవలు నిలిపివేయాలని సూచించింది. దీంతో మనస్థాపం చెందిన పలువురు వార్డు వాలంటీర్లు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు దర్భగూడెం సొసైటీ అధ్యక్షులు సీనియర్ వైసీపీ నాయకులు కొల్లూరి రాంబాబు సర్పంచ్ సున్నం ఉషారాణి ఉప సర్పంచ్ కేతిరెడ్డి రాఘవరెడ్డి పై ఉన్న అభిమానంతో,, మరియు స్వచ్ఛందంగా ప్రజలకు వాలంటీర్లు గా చేస్తున్న పనికి ఆటంకం కలిగించిన కారణంగా ఈ ముకుమ్మడిగా రాజీనామాలు చేశామని పలువురు వాలంటీర్లు తెలిపారు. సీఎం జగన్ కోసం ఎమ్మెల్యే బాలరాజు కోసం మా దర్భగూడెం పంచాయతీ నాయకులు చూపించే అభిమానంతో ప్రజలకు కష్టపడి సంతోషంగా పని చేస్తున్నాము అని వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు అందిస్తున్న సేవలకు ఎన్నికల సంఘం ఆకాంక్షలు విధించటం తీసుకున్న నిర్ణయం కరక్టు కాదని మేమందరం ఏ పార్టీకి దాసోహంగా పని చేయటం లేదని కష్టపడి పేదలకు పేద ప్రజలకు సేవ చేస్తున్నామని మాపై ఈ నింద ఆరోపణలు చేయడం కరక్టు కాదని అందుకే మేమందరం రాజీనామా చేస్తున్నామని మా రాజీనామాలను ఎంపీడీవో ఆమోదించాలని జీలుగుమిల్లి ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో కే మల్ల తాయారుకు శనివారం ఒక్కొక్కరిగా వెళ్లి తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో కే మంగతాయారకు అందించి ఆమోదించాలని తెలిపారు. అనంతరం ఎంపీడీవోకే మంగతాయారు వివరణ కోరగా దర్భగూడెం సచివాలయం లో వార్డు వాలంటీర్లుగా సేవ చేస్తున్న 20 మంది వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను అందించారని ఈ రాజీనామాలపై జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపించడం జరుగుతుంది ఆమె తెలిపారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

- కేంద్రంలో మరోసారి రాష్ట్రంలో ఒకసారి బిజెపి పాలన రావాలి
- జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్

**జీలుగుమిల్లి.ఏప్రిల్ 06 (శ్రీచక్ర) :**



జీలుగుమిల్లి మండల కేంద్రం లో బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ ఆధ్వర్యంలో ఆయన ఇంటి ఆవరణలో ఘనంగా గా నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్దాంతాలు ప్రజలకు ఎంతో సంతృప్తి కరంగా ఉన్నాయని అన్నారు. మోదీ పాలన లో గ్రమా స్థాయి నిధులు మంజూరు చేయడం తో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలతో ప్రజలు ఆనందంగా ఉంటున్నారని,కేంద్రం లో బిజెపి మరోసారి రాష్ట్రం లో ఒకసారి బిజెపి అధికారం లోకి వస్తె మరింత అభివృద్ధి కి సాధ్యం అవుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గుడ్ల రాంబాబు,కేసుబోయిన బాబి తదితరులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి కేంద్రంలో కళాకారులతో ఎన్నికల అవగాహన సదస్సు








**జీలుగుమిల్లి, ఏప్రిల్ 06 (శ్రీచక్ర) :**

ఏలూరు జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి ఆదేశానుసారంగా జిల్లా పంచాయతీ అధికారి మరియు నోడల్ ఆఫీసర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ యొక్క ఆధ్వర్యంలో జిల్లాలోని ఓటర్లకు పోలింగ్ శాతం పెంచాలి, ఎథికల్ ఓటింగ్ జరగాలి అనే నినాదంతో ఓటర్లను చైతన్యవంతులుగా చేసేటందుకు ఏలూరు నగరానికి చెందిన కీర్తన కల్చరల్ సొసైటీ బృంద కళాకారులు సుమారు 10 బృందాలుగా ఏర్పడి స్థానిక ఎండిఓ మంగతాయారు ఆధ్వర్యంలో ఈఓపిఆర్డి పర్యవేక్షణలో పంచాయతీ సెక్రటరీ నేతృత్వంలో కళాజాతలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఓటర్లకు వివిధ రకాల అంశాలు అనగా ఓటు హక్కు రాజ్యాంగం మనం కల్పించిన హక్కు కాబట్టి ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ప్రవర్తించి 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరు కూడా మే 13 వ తారీఖున ఓటు వేసి మన బాధ్యతను నిర్వర్తించాలి అనే అంశాలను తెలియజేయడమే కాకుండా విలువలతో కూడిన ఓటింగ్ అనగా ప్రలోభాలు అనగా మద్యానికి డబ్బుకి వివిధ రకాల బహుమతులకి మరి ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఎథికల్ ఓటింగ్ అనగా విలువలతో కూడిన ఓటింగ్ ప్రతి ఒక్కరు కూడా వేయాలి. అలాగే సి విజిల్ యాప్ ను కూడా స్థానిక జిల్లా కలెక్టర్ యొక్క ఆధ్వర్యంలో ప్రవేశ పెట్టడం జరిగింది. ఇందులో భాగంగా మన చుట్టుపక్కల గ్రామాల్లో కానీ పరిసరాల్లో కానీ ఎవరైనా ఓటర్లను ప్రభావితం చేసే విధంగా డబ్బులు పంచుతున్న మద్యం పంచుతున్న ఎటువంటి బహుమతులు పంచుతున్నాం ఒక ఫోటో గాని వీడియో గాని తీసి ఈ సి విజిల్ యాప్ లో మన అప్లోడ్ చేస్తే సుమారు వంద నిమిషాలలో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి అలా జరుగుతున్న కార్యక్రమాల్ని ఆపివేసి సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా శిక్షలు వేసే అవకాశం ఉంటుంది మనం తెలియజేసే వివరాలు గోప్యంగా ఉంచుతారు మన వివరాలు కూడా గోప్యంగా ఉంచుతారు ఎవరికీ తెలియజేయరు కాబట్టి బాధ్యతాయుతంగా ఈ సి విజిల్ యాప్ ని ప్రతి ఒక్కరు కూడా స్మార్ట్ఫోన్లో డౌన్లోడ్ చేసుకొని ఉపయోగించాలన్నారు.

# ప్రజా రంజకపాలనతో ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించుకున్న జగన్ !








- ఎన్నికల ప్రచారంలో వైసిపి అభ్యర్థి సూర్యప్రకాష్.
- సర్పంచ్ తనయుడు నాగేంద్ర ఆద్వర్యంలో ఎన్నికల ప్రచార ర్యాలీ.
- అభ్యర్థి సూర్యప్రకాష్ ని గజమాలతో ఘన సత్కారం.
- హారతులిచ్చి ఘనస్వాగతం పలికిన మహిళలు.
- సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించండి.

**కాజులూరు, ఏప్రిల్ 6(శ్రీచక్ర) :**

ప్రజారంజక పాలనతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని రామచంద్రపురం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ అన్నారు. శనివారం కాజులూరు మండలం బంధనపూడిలో ఎన్నికల ప్రచార ర్యాలీ కార్యక్రమంలో సూర్యప్రకాష్ పాల్గొన్నారు. స్థానిక గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యనారాయణ ,సర్పంచ్ తనయుడు నాగేంద్ర ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ ఎత్తున పూలమాలలు వేసి, హారతులిచ్చి గ్రామంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం సూర్యప్రకాష్ ,సర్పంచ్ తనయుడు నాగేందని గజమాలతో పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. దీంతో సూర్య ప్రకాష్ గ్రామంలో ప్రతి గడపగడపకు వెళ్ళి ఓటర్లకు అభివాదం చేస్తూ స్థానిక ప్రజలు తో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు ముద్రను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈసందర్భంగా ప్రచారథంపై స్దానికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపిద్దాం, పారదర్శకంగా అర్హులందరికీ సంక్షేమం అందాలంటే మళ్లీ జగన్మోహన్రెడ్డిని సీఎం గా గెలిపించుకోవాలని, టీడీపీ వస్తే ప్రజలను దోచుకుతినేందుకు జన్మభూమి కమిటీలు వస్తాయని ప్రజలు గమనించాలని కోరారు. కులం, మతం పార్టీ భేదాల్లే కుండా సంక్షేమాన్ని అందించిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. టీడీపీ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు ఏలబ్ధి కావాలన్నా జన్మభూమి కమిటీలకు ముడుపులు చెల్లించుకోవాల్సి వచ్చేదని, కానీ మీ మనందరి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 58 నెలల్లో అర్హతే ప్రామాణికంగా సంక్షేమం ఇంటి గుమ్మం లోకే వచ్చేలా సీఎం జగన్ ప్రజారంజక పాలన అందిస్తున్నారని తెలిపారు. సంక్షేమ ప్రభుత్వం కావాలో, జన్మభూమి కమిటీలు కావాలో ప్రజలకు ఇప్పటికే ఆలోచించి సిద్ధంగా ఉన్నారని సూర్యప్రకాష్ అన్నారు. రాష్ట్ర ప్రజల మనసులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, ఎన్నికల ప్రచారంలో ప్రతీ గడపలో ఘన స్వాగతం లభిస్తుందని, విద్య,వైద్య పరంగా పాలన బాగుందని ఓటర్లు చెబుతుంటే చాలా సంతోషంగాఉందన్నారు. ప్రతి పక్షాలు ఓలంటీర్లను మూడు నెలలు ప్రక్కన పెట్టేలా ఎలక్షన్ కమీషన్ పై ఒత్తిడి తీసుకువచ్చారని, ఆకారణంగా వృద్ధులు, వికలాంగులు పింఛన్లు తీసుకోవడం చాలా ఇబ్బందులకు గురయ్యారన్నారు. ప్రజలతా తమ విలువైన ఓటును ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కి ఓటేయాలని ఈసందర్భంగా అభ్యర్థి సూర్యప్రకాష్ కోరారు. ఈకార్యక్రమంలో వివిధ గ్రామల నుండి తరలివచ్చిన వైఎస్సార్ సీపీ శ్రేణులు, మహిళలు పలువురు గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ టిడిపి శెట్టబలిజ సంఘంసభ్యులు గొల్లపాలెంలో సమావేశం!





- ఉమ్మడి అభ్యర్థి సుభాష్ గెలుపు కోసం భవిష్యత్ కార్యాచరణపై చర్చలు
- సుభాష్ తండ్రి సత్యం ఆద్వర్యంలో సమావేశం.

**కాజులూరు, ఏప్రిల్ 6(శ్రీచక్ర) :**

రామచంద్రపురం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి వాశంశెట్టి సుభాష్ గెలుపు కోసం రామచంద్రపురం నియోజకవర్గ స్థాయి టిడిపి శెట్టబలిజ సంఘం నేతలుగొల్లపాలెంలో సమావేశం నిర్వహించారు. ఈ మేరకు శనివారం సాయంత్రం కాజులూరు మండలం గొల్లపాలెంలో ఉమ్మడి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం ఆధ్వర్యంలో నియోజకవర్గం సంఘం సమావేశం జరిగింది. ఈసందర్భంగా తెలుగుదేశం ,జనసేన , బీజేపీ పార్టీ ,రామచంద్రపురం అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ ని బారీ మెజారిటీతో గెలిపించడానికి భవిష్యత్ కార్యాచరణపై సమావేశానికి హాజరైన నేతలు సమావేశంలో పలువురు అభిప్రాయాలను సేకరించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కాజులూరు ,రామచంద్రపురం ,కె.గంగవరం మండలాలుతోపాటు రామచంద్రపురం పట్టణానికి చెందిన పలువురు శెట్టిబలిజ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి అభ్యర్థి సుభాష్ సతీమణి లక్ష్మీ సునీత గొల్లపాలెంలోఎన్నికల ప్రచారం!






- దనమ్మతల్లికి ప్రత్యేక పూజలు ప్రచారం ప్రారంభం
- బారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికిన మహిళలు

**కాజులూరు, ఏప్రిల్ 6(శ్రీచక్ర) :**

తెలుగుదేశం జనసేన బీజేపీ పార్టీల అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ సతీమణి లక్ష్మీ సునీత రామచంద్రపురం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. శనివారం సాయంత్రం కాజులూరు మండలం గొల్లపాలెంలో పార్టీ ఎన్నికల ప్రచారంలో బాగంగా గొల్లపాలెం గ్రామ ప్రజల ఇలవేల్ప అయిన దనమ్మతల్లిని దర్శించుకుని అమ్మ వారికి లక్ష్మీ సునీత ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ నుంచి పార్టీ ప్రచారాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామంలో టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల శ్రేణులతో కలిసి గడపగడపకు వెళ్ళి ఓటర్లను కలసుకుని రానున్న ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి తన భర్త వాశంశెట్టి సుభాష్ కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ .తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు ,కార్యకర్తలు మహిళలు బారీగా తరలివచ్చి పాల్గొన్నారు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**